సూర్య
www.suryaa.com

## విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో..

ఖమ్మం జిల్లా లోని వివిధ మండలాల నుండి రూరల్ రిపోర్టర్లుగా పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525



# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...




గురువారం 3, ఏప్రిల్ 2025 | 8 పేజీలు




- ఈ ఏడాది స్వామి వారి కళ్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం
- తెలంగాణ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్..
- శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

## శ్రీరామనవమి ఏర్పాట్లకు అధికారులు

# అంకితభావంతో పనిచేయాలి

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) : శ్రీరామనవమి ఏర్పాట్లకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ అన్నారు.బుధవారం భద్రాచలం విచ్చేసిన కమిషనర్ జరుగుతున్న నవమి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో నవమికి చేస్తున్న ఏర్పాట్లను అధికారులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. భద్రాద్రి రాముని పెళ్లి వేడుకలకు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారి కల్యాణము వీక్షించడానికి భారీ సంఖ్యలో భద్రాచలానికి వచ్చే అవకాశం ఉందని, కనుక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తులు మెచ్చే విధంగా రాముడి పెళ్లి వేడుకలు అధికారులు అంకితభావంతో పనిచేసే మంచి పేరు తీసుకురావాలని కమిషనర్ సూచించారు.దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా ఎక్కడా లేని విధంగా స్వామి వారి కళ్యాణం జరిగే పవిత్ర స్థలం మన భద్రాద్రి పుణ్యక్షేత్రమ అన్నారు. ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల తరబడి సీతారాముల వారి కళ్యాణం ఆనవాయితీగా జరుగుతున్నదని తెలిపారు. 2లో




## రాజీవ్ యువ వికాసం అమలుకు అధికారులు

# కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ
- మండల కార్యాలయాల్లో ఆన్ లైన్ దరఖాస్తుల నమోదుకు సహాయకుల ఏర్పాటు
- లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలి
- రాజీవ్ యువ వికాసంపై మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

8లో





# బురదమయంగా

## తురకగూడెం గ్రామపంచాయతి

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ : మండలంలోని తుర్కగూడెం గ్రామపంచాయతీ మురికి కూపంగా మారింది గ్రామంలో సమస్యలు ఎక్కడి కక్కడే తిష్టవేశాయి. ప్రజా ప్రతినిధుల పదవి కాలం ముగి యడంతో ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధి కారులుగా నియమించింది పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన గాడి తప్పుతుందని ఆరోపణలు లేకపోలేదు. మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమ స్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవతున్నారని విమర్శలు లేక పోలేదు. ప్రత్యేక పాలనలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి నెలకొన్నది . 7లో




# క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు శాఖ మహాసభలు

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)- క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకే శాఖ మహ సభలు నిర్వహించు కుంటున్నామని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని నెంబర్ 2బస్తి ఆరో వార్డులో బుధవారం జరిగిన మహాసభలోసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధానంగా భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న భారతదేశంలో ఆవిర్భవించి దేశ స్వతంత్రంపోరాటం లో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. 7లో

## ప్రయాణికులకు ఓఆర్ఎస్ పంపిణీ చేసిన

# రీజినల్ మేనేజర్ సరిరామ్



కల్లూరు ఏప్రిల్02 (సూర్య న్యూస్) : వేసవిలో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కల్లూరు నూతన బస్టాండులో ప్రభుత్వ అధికారి నవ్య కాంత్ ఆధ్వర్యంలో ఓ ఆర్ ఎస్ పాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులకు స్వాగతం కలిగించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఓ ఆర్ ఎస్ పాకెట్లు నిత్యం అందుబాటులో ఉంటాయని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురి అయినట్లయితే బస్టాండులో నిత్యం అందుబాటులో ఉండే ఓఆర్ఎస్ పాకెట్ను ఉపయోగించుకుని ఉపశమనం పొందాలని ఆయన సూచించారు. 2లో

# బురదమయంగా తురకగూడెం గ్రామపంచాయతి

మొదటి పేజీ తరువాయి



గ్రామాలలో అంతర్గత రోడ్ల అపరిశు భ్రంగా దర్శనమిస్తున్నాయి. గ్రామంలో ఏర్పడిన గుంతల్లో మురుగు నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. వివరాల్లోకి వస్తే మండల పరిధిలోని తురకగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల దగ్గర పెద్ద గుంత ఏర్పడింది. దీంతో డ్రైనేజీ లేక నీరు నిల్వ ఉంటుందని స్థానికులు చెబుతున్నారు గ్రామంలోని ట్రాన్స్ఫారం పక్కన పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అపరిశుభ్రంగా మారింది.కూసుమంచి మండలంలో తురకగూడెం స్మశాన వాటిక దగ్గర వేసిన బోరువాటర్ ను ఎస్సీ కాలనీకు వాటర్ విడుదల చేయటం వల్ల వస్తున్నాయి,దురద,మచ్చలు,వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని మంత్రికి ఫిర్యాదు చేయగా మంత్రి పొంగులేటి అట్టి ఓటరు ఆఫ్ చేయాలని ఆదేశించినా కూడా పట్టించుకోని అధికారుల తీరు.. మంత్రి పొంగులేటి చెప్పినా పటించికొని అధికారులు అట్టి నిరు వాడోదు అని చెప్పినా ఈ రోజువరకు మంత్రి ఆదేశాలు తుంగలో తొక్కారు మంత్రి మాటకే లెక్కలేకుండా పోయింది అని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

### పాఠశాలలో పక్కన మురుగు నీరు

రోడ్డు వర్క్ అనే చెప్పి రెండు నెలలు గడుస్తున్నా కూడా మట్టిని తవ్వి మురికివాడగా మార్చిన కాంట్రాక్టర్ పట్టించు కోవడం లేదు అదే తీరులో అధికారులు,ఈ రోజువారకు పంటించికొని అధికారులు దీంతో మురుగు నీరు, మురుగు కాలువ నీరు చేరి దుర్వాసన వెదజల్లుతోందని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో విషసర్పాలు సంచరి స్తుండటంతో భయాందోళనకు గురయ్యే పరిస్థితి దాపు రించిందని స్థానికులు పేర్కొంటున్నారు. మురుగు కారణంగా దోమలు అధికమై రాత్రి సమయంలో ప్రశాంతంగా నిద్ర పోయే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందని గ్రామ ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా మండల ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తే కొంతమేరకు సమస్యలు పరిష్కారమవుతాయని గ్రామ ప్రజలు ఆశాభవం వ్యక్తం చేస్తున్నారు...

### స్థానికంగా ఉండని గ్రామ కార్యదర్శులు..

మండలంలోని 41 గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శి స్థానికంగా ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాల్సి ఉండగా అందుకు భిన్నంగా వ్యవహా రిస్తున్న పరిస్థితి దాపురించిందని స్థానికులు పేర్కొంటు న్నారు. చిన్న గ్రామ పంచాయతీ తురక గూడెం గ్రామాంకు ఇన్చార్జీ కృష్ణాపురం పంచాయతీ సెక్రెటరీ మాధవి కార్యదర్శగా కొనసాగుతున్నారు దీంతో ఇన్చార్జి కార్యదర్శి గ్రామాలకు సరిగ్గా వెళ్లకపోవడంతో ప్రజలు కార్యదర్శికి ఫోన్ చేసి ఎక్కడ ఉంటే అక్కడ వెళ్లి లేదా మండల హెడ్ క్వార్టర్ కు వెళ్లి లేదా గ్రామానికి రెండు మూడు రోజులకు ఒకసారి వచ్చినప్పుడు అవసరం ఉన్న పనులు చేసుకునే పరిస్థితి నెలకొందని ఆయా గ్రా మాల ప్రజలు పేర్కొంటున్నారు.

### గ్రామానికి రెగ్యులర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నియమించాలి

ఇన్చార్జీ కార్యదర్శగా ఉన్న వారి స్థానంలో వెంటనే పంచాయతీ రెగ్యులర్ కార్యదర్శును నియమిం చాలని గ్రామప్రజలు కోరుతున్నారు. ఏదేమైనా స్థానికంగా పంచాయతీ కార్యదర్శుఉంటే ప్రజల,గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీ కార్యదర్శిని నియమించాలి... గ్రామానికి రెగ్యులర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నియమించాలి. రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపో వడంతో గ్రామంలోని సమస్యలు పరిష్కారం కావడంలేదు అని సమస్యలపై అధికారులు స్పందించాలి అని తురకగుడెం మాజీ సర్పంచ్, కౌసల్య లింగయ్య, అధికారులను కోరారు.గ్రామంలో నెలకొన్న మురికి కాలువలో చెత్త, డ్రైనేజ్ సమస్య, రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి పాములు సరచరిస్తున్నాయి. పిచ్చి మొక్కలను తొలగించాలి....

### పాఠశాల పక్కనే ఈ విద్యుత్ ట్రాన్స్ఫారం.. అదే దారిలో అంగన్వాడి కేంద్ర

అసలే చిన్న పిల్లలు తెలిసి తెలియని వయసులో పాఠశాలకు పంపిస్తున్న తల్లిదండ్రులు ఎప్పుడు ఏ విధంగా పొంచి ఉంటుందోని పిల్లల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పాఠశాలలుకు పంపిస్తున్న ఇప్పటికే కోతులతో ,వీధి కుక్కలతో, తట్టుకోలేక తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు.ఇందులోనే పాఠశాలకి ఎదురుగాని ట్రాన్స్ఫారం,పక్కనే బురద, ఏమిచేయాలో తెలియక తల్లిదండ్రులు ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియక తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ట్రాన్స్ఫారం మార్చాలని గ్రామస్తులు పాఠశాల పిల్లల తల్లిదండ్రులు అందరూ ప్రాధేయ పడుతున్నారు ఇట్టి విషయాన్ని విద్యుత్ అధికారులు స్పందించి పిల్లల భవిష్యత్తు కోసం ట్రాన్స్ఫారం మారుస్తారని ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ట్రాన్స్ఫార్మర్ సమీపంలో ఏర్పడిన గుంతను మురుగు నీరు పూడ్చాలి అని గ్రామంలో పరిశుభ్రతపై దృష్టి సారించాలి అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని అధికారులని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# శ్రీ రామనవమి ఏర్పాట్లకు అధికారులు అంకితభావంతో పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి



కళ్యాణమహోత్సవాన్ని ప్రత్యేకంగా కానీ పరోక్షంగా వీక్షించిన భక్తులకు ఎంతో పుణ్యం వస్తుందని వేదాల్లో చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు.. భక్తులకు మంచినీరు, చలువ పందిళ్లు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఫాగ్ లిస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు 26 సెక్టార్లు ఏర్పాటుతో పాటు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేడుకలకు విచ్చేయు భక్తులకు స్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించి జన్మ జన్మల పుణ్యాన్ని పొందేలా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని దేవస్థానం తరపున మార్చి 30 నుండి ఏప్రిల్ 12 వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయని, కళ్యాణం జరిగే ముందు రోజు స్వామివారి ఎదుర్కోళ్ల కార్యక్రమం ఉంటుందని, భక్తుల సౌకర్యార్థం 75% ఆన్లైన్లో టికెట్లు అందుబాటులో ఉంచామని, భక్తులకు లడ్డు ప్రసాదంతో పాటు మహా ప్రసాదం కూడా అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, తలంబ్రాల కౌంటర్లు 80 వరకు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఆర్టీసీ బస్సులో భక్తులకు కేజీ చొప్పున తలంబ్రాలు అందిస్తున్నామని, సేవల ద్వారా ఆర్టీసీ, పోస్ట్ ఆఫీస్ ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇండియన్ ప్రకారం అందిస్తామని అన్నారు. సీఎం రాక కోసం మూడు హెలిప్యాడ్లను సిద్ధం చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా అక్కడ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కళ్యాణం పట్టాభిషేకం జరిగే రెండు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, జనరేటర్ ను కూడా మిథిలా స్టేడియంలో అందుబాటులో ఉంచుకుంటున్నామని, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా భక్తులకు, పార్కింగ్ ఏరియాలలో మరియు సెక్టార్లలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నామని, గ్రామపంచాయతీ ద్వారా శానిటేషన్ తో పాటు భద్రాచలంలోని 25 పాయింట్లు మంచినీటి సౌకర్యంతో పాటు, 15చోట్ల 162 టాయిలెట్లు, మూడు మొబైల్ టాయిలెట్లు ఏర్పాట్లు చేశామని, 560 మంది సిబ్బంది అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేశామని, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాల్స్, 20 మంది గజ ఈతగాళ్లను, రిస్క్ బోట్స్ 15, గోదావరిలో ప్రమాద సూచికలను ఏర్పాట్లు చేసి ప్రజలు ఎవ్వరు గోదావరి లోపల వెళ్లకుండా ప్రత్యేక నిగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా భద్రాచలం పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో కళ్యాణం జరుగు ప్రదేశాలలో ఆరు ఫైరింజన్లు ఏర్పాట్లు చేస్తున్నామని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా భద్రాచలం, పర్ణశాల, హెలిపాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలలో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు,05 అంబులెన్సులు,30 మంది ఫీల్డ్ స్టాఫ్, ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఐసీయూ 24 గంటలు పని చేసే అంబులెన్స్ తో పాటు ఓఆర్ఎస్ పాకెట్లు అన్ని జబ్బులకు మందులు అందుబాటులో ఉంచుతున్నామని, ఎక్సైజ్ శాఖ ద్వారా 6, 7 తేదీలలో బార్ షాపులు మరియు బెల్టు షాపులు అన్నింటిని క్లోజ్ చేస్తామని, నాలుగు చోట్ల మొబైల్ చెక్పోస్టులు ఏర్పాటు చేసి గట్టిగా పెడుతున్నామని అన్నారు. అధికారులు భక్తులు మాత్రమే స్వామి వారి కళ్యాణం చూడాలని, కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గాని ప్రాధాన్యత ఇవ్వకూడదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేసి వేణుగోపాల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ఓఆర్ఎస్ పంపిణీ చేసిన రీజినల్ మేనేజర్ సరిరామ్

మొదటి పేజీ తరువాయి

ప్రతిరోజు మూడు నెలలపాటు ప్రయాణికులకు ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ బస్టాండ్లో దాతలు సహకారంతో ఏర్పాటు చేసినట్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు .ప్రాంతీయ వైద్యాధికారి నవ్యకాంత మాట్లాడుతూ కల్లూరు బస్టాండ్ నందు గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంటాయని, ప్రతి ఒక్కరూ వీటిని ఉపయోగించుకొని వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి , ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్,విబిఓ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్స్ యంగల.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో బోలోపేతం చేసేందుకు శాఖ మహాసభలు



మొదటి పేజీ తరువాయి

పేద ప్రజల భూమికోసం భుక్తి కోసం బానిస బ్రతుకుల విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతంగా సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు సోదరుల ప్రాణ త్యాగంతో తెలంగాణ భారతదేశంలో విలీనమైందన్నారు. నాటినుండి నేటి వరకు నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ బడుగు బలహీన వర్గా పేద ప్రజల పక్షాన ఎర్రజెండా అండగా ఉంటూ ప్రజల హృదయాలలో ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకొని శతజయంతి ఉత్సవాలజరుపుకుంటున్న తరుణంలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు శాఖా మహాసభలు నిర్వహించుకుంటుందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు కొమ్ము కాస్తూ వారికి అనుకూలమైనటువంటి చట్టాలను తీసుకొచ్చి ప్రజలనుదోపిడీకి గురి చేస్తుందని,డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి నిత్యవసర వస్తువులు ధరలు అదుపు చేయకుండా నియంతృత్వంగా వ్యవహరిస్తుందని మరోపక్క రైతులను స్వతంత్రంగా జీవించకుండా కార్పొరేట్ శక్తులకు బానిసలను చేసే చట్టాలను తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల శ్రమదోపిడికి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలే నిదర్శనమని తెలిపారు. ప్రజలను మభ్య పెడుతు మతాల పేరుతో పక్కదారి పట్టిస్తున్నారని ఈ విధానాలు ఎంతో కాలం సాగవని ప్రజలువాటిని గమనించిన రోజున తిరుగుబాటు తప్పదని స్పష్టం చేశారు. కమ్యూనిస్టులు తర తమ భేదం లేకుండా నిస్వార్థంగా ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడతారనేటువంటి భావన ప్రజల్లో ఉంది కనుకనే సిపిఐ పార్టీ అభ్యర్థిగా ప్రజల మనిషి ప్రజానాయకుడు కూనం నేని సాంబశివరావు కొత్తగూడెం నుండి గెలిచి అసెంబ్లీలో మాట్లాడుతున్నటువంటి తీరు ప్రత్యక్ష నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమిసభ్యులు సారయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రాజారామ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి వడ్ల శ్రీను, ఆరవ వార్డు శాఖ కార్యదర్శి వల్లాల రాజమౌళి, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు గికురు వెంకన్న, షేక్ వలి, కొమరయ్య, అంజయ్య, దొంతర బోయిన రాము, కాశ బోయిన నగేష్, ఈర్ల శివుడు, ధర్మేందర్, మోహన్, సాయి, బంధం లక్ష్మి రాజేశ్వరి, నీల, మల్లేశ్వరి, సరిత, లక్ష్మి, శాఖ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ నినాదంతో ముందుకు వెళ్దాం





**బిజెపి నిరంకుశ విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలి**

**రాజ్యాంగాన్ని అవమానపరిస్తే భారతీయులు ఊరుకోరు**

**ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా అజయ్ బాబు**

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**- మతోన్మాద విధానాలతో భారత ప్రజలను ఇబ్బంది పెట్టే ఆలోచనలు బిజెపి ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, లేనిచో యావత్ భారత ప్రజలు ఐక్యమై తగిన గుణపాఠం నేర్పుతారని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు అన్నారు. పిసిసి,ఎఐసిసి పిలుపు మేరకు బుధవారం స్థానిక కొత్త బస్టాండ్ ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో వారు మాట్లాడారు. తొలుత రాజ్యాంగ నిర్మాత బాబు సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి గీతాన్ని ఆలపించారు.భారతదేశం నేడు విపత్కర పరిస్థితులను ఎదుర్కోబోతున్నదని, 10 సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజా సౌమ్య పద్ధతులను అవలంబిస్తుందని వారు ఆరోపించారు.గాంధీ మహాత్ముని అహింస,శాంతి సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు అవలంబించాలని, రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆలోచనలకనుగుణంగా నడుచుకొని సంవిధాన్ నినాదాలతో ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దానియల్ అధ్యక్షత వహించగా, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం పార్టీ ఇంచార్జ్ ఎడవల్లి కృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్లు దమ్మలపాటి వెంకటేశ్వరరావు, అనసూర్య, మాజీ వైస్ చైర్మన్ జానీ పాషా, మండల పార్టీ అధ్యక్షులు సైదులు, మునలయ్య, నరసింహారావు, ఐఎన్టియుసి నాయకులు జీవి, మహబూబ్, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు గాలి పెల్లి స్వరూప, కార్యదర్శి మేదరి నిర్మల, బత్తుల చెంచమ్మ, కమల, నాయకులు బదుగు సాంబమూర్తి, రాము, సూర్యం, మాజీ కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

**జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలతో భారీ ప్రదర్శన**

కొత్త బస్టాండ్ వద్ద జరిగిన సభ అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అంటూ దిక్కులు పిక్కటిల్లేల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు. శాసనసభ్యులు కోరం కనకయ్య, నియోజకవర్గ ఇన్చార్జి మువ్వా విజయబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు ప్రదర్శన అగ్రభాగంలో జాతీయ జెండాను ఎత్తుకొని నినాదాలు చేశారు. ఈ ప్రదర్శన కొత్త బస్టాండ్ సెంటర్ నుండి బుగ్గ వాగు పాత బస్టాండ్ మీదుగా జగదంబ సెంటర్ చేరుకుంది.

# పట్టణ సమస్యలు పరిష్కరించాలంటూ రిలేనిరాహార దీక్ష చేపట్టిన సిపిఎం సిఐటియు

**సిఐటియు భద్రాచలం కన్వీనర్ బాల నర్సారెడ్డి...**



**భద్రాచలం, సూర్య(మేజర్న్యూస్)**- సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలోఉన్న సమస్యలు పరిష్కరించా లంటూ స్థానిక అంబేద్కర్ సెంటర్ యందు ఒకరోజు, రిలేనిరాహార దీక్ష చే పట్టారు.ఈ సందర్భంగా సిఐటియు ,పట్టణ కన్వీనర్, ఎంబి నర్సారెడ్డి ,ప్రసంగించారు. రాష్ట్రంలో యే ప్రభుత్వం, అధికారంలో ఉన్న భద్రాచలం అభివృద్ధి పట్ల వివక్షతను చూపిస్తున్నాయని అన్నారు.ప్రధానంగా ,భద్రాచలం సుభాష్ నగర్ కాలనీ వైపు నిర్మిస్తున్న కరకట్టను తక్షణమే పూర్తి చేయాలని, ఆయన డిమాండ్ చేశారు.. రానున్న వర్షాకాలంవరకు కరకట్ట నిర్మాణం పనులు పూర్తిచేసి గోదావరి వరద ముంపుకు గురికాకుండా ప్రజలను కాపాడాలని కోరారు. ఆంధ్రాలో వీలీనమైన ఐదు గ్రామపంచాయతీల ను, తెలంగాణలో కలపాలని ,ప్రభుత్వ ఏరియా హాస్పిటల్,ను, సూపర్ స్పెషాలిటీ హాస్పటల్గా, అఫ్ గ్రేడ్ చెయ్యాలని,భద్రాచల పట్టణానికి, ఒక ప్రత్యేక ప్యాకేజీ ద్వారా, నిధులు మంజూరు చేయాలని, భద్రాచల రామాలయాన్ని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రామాలయం సర్క్యూట్లో, చేర్చాలని,పోలవరం బ్యాక్ వాటర్ తో ఎంత వరకు భద్రాచలానికి ప్రమాదం ఉందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, భద్రాచల అభివృద్ధికి ఒక ప్రత్యేక ప్యాకేజీని ,కేటాయించాలని, భద్రాద్రి రాముని కళ్యాణానికి రాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం అభివృద్ధిపై ప్రకటించాలని సిపిఎం సిఐటి యూ డిమాండ్ చేసింది. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిపై ప్రజలు ఓటు వేసి గెలిపించిన ఎమ్మెల్యేలు ఎంపీ లను సమస్యల పరిష్కార కోసం సిఐటియు ప్రజల పక్షాన పోరాడుతుందని తెలియజేసిచారు. పట్టణములో ఒక్కరోజు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజె,రమేష్ సంఘీభావం తెలిపారు, ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ఏరియా హాస్పిటల్ నాయకులు, రమాదేవి, కుమారి ,జిసిసి హ మాలి, నాయకులు ,ప్రసాద్ ,సుబ్రహ్మణ్యం, లోకేష్ ,శేషు ,ముత్తయ్య, కార్పెంటర్ యూనియన్ నాయకులు ,చాట్ల శ్రీను, చారి, టెంపుల్ చిరు వ్యాపారుల నాయకులు, డి రాఘవయ్య పాల్గొన్నారు.

# అడవులను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత

**శాసనసభ్యులు జారె ఆదినారాయణ**

**అటవీ జంతువుల దాడిలో గాయపడ్డ వారికి నష్టపరిహారం చెక్కులు పంపిణీ**




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)** - అడవులను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. చంద్రుగొండ మండలంలో గత సంవత్సరం జనవరి 29వ తేదీన మద్దుకూరు గ్రామ సమీపంలో మద్దుకూరు గ్రామానికి చెందిన నల్లమోతు రామారావు,అలాగే చంద్రుగొండకు చెందిన కంచర్ల తిరుపతి ని ఎలుగుబంటి దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అటవీ జంతువు కావడంతో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తరపున నష్టపరిహారంగా నల్లమోతు రామారావుకి రూ 75,985 లు, కంచర్ల తిరుపతి కి రూ 10,000ల చెక్కులను బుధవారం శాసనసభ్యులు జారె ఆదినారాయణ చేతులమీదుగా బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అడవులను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని ఈ వేసవికాలంలో అడవులలో నీరు దొరక్క అడవి జంతువులు వన్యప్రాణులు గ్రామ పరిసరాలలో ఉండే చెరువులు కుంటల వద్దకు వస్తుంటాయని మనం జాగ్రత్త వహిస్తూ అడవి జంతువులకు ఏ విధమైన హాని చేయకూడదని సూచించారు. అడవి జంతువులను వేటాడితే కఠినమైన శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే అడవి జంతువుల వేట కోసం విద్యుత్తును అమర్చితే అనుకోని ప్రమాదాలు సంభవిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని సూచించారు. కావున ఎట్టి పరిస్థితులలో కూడా అడవి జంతువులను వేటాడ వద్దన్నారు. అడవులకు నిప్పు పెట్టడం వలన ఎన్నో చిన్న చిన్న జీవరాసులు నిరాశ్రయం కోల్పోతాయన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి అడవులను పరిరక్షించే బాధ్యత మనందరిని బాధ్యతగా వ్యవహరించాల న్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిహెచ్ ఎల్లయ్య, సెక్షన్ ఆఫీసర్ ఎస్ ఎల్ అమరేందర్ సింగ్, బీట్ ఆఫీసర్స్ బి భాస్కర్, ఎం రామకృష్ణ, బి స్వాతి, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్‌కు స్వాగతం పలికిన కలెక్టర్



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)** - ఈనెల 6 శ్రీరామనవమి, 7న పట్టాభిషేకం భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి మహోత్సవాల వేడుకలకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడానికి భద్రాచలం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం కలిసి స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవమునకు జరుగుతున్న ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ను దేవదాయ శాఖ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారుల సహకారముతో స్వామివారి కల్యాణ మహోత్సవం పట్టాభిషేకం ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కమిషనర్ కు వివరించారు.

# సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** - తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని నాచారం గ్రామంలో కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయాలని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల్లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రగోల రాధాకృష్ణ (రాదయ్య ) ఎల్లిన మురళి, మాజీ సర్పంచ్ వేపకుంట్ల వెంకమ్మ, మాజీ ఎంపిటిసి గూడపాటి వెంకటరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీకమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు ఆన్లైన్



**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్)**- మండల మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ సభ్యులకు రూబీనా ఆన్లైన్ సెంటర్లో రాజీవ్ యువ వికాసం పథకానికి ఉచితంగా దరఖాస్తులు చేయబడునని మండల అధ్యక్షుడు ఎస్కే ఖదీర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ముస్లిం యువతి,యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు ఎస్కే ఖదీర్, జనరల్ సెక్రెటరీ ఎండి రఫీ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె హబీబ్, ఆర్గనైజర్ సెక్రెటరీ ఎండి అమర్, ట్రెజరర్ ఎస్.కె అబ్దుల్ రహీం, జాయింట్ సెక్రెటరీ ఎస్కే అన్సారి, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణానికి కార్మిక సంఘాల ఉపాధ్యక్షుడిగా రావూరి ఉపేందర్ ఎన్నిక



**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)** తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఇఫ్టు) తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం(ఇఫ్టు)ల విలీన సభను ఎప్రిల్ 1 న మహబూబాబాద్ లో నిర్వహించారు. రెండు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు గంటా నాగయ్య, మాదంశెట్టి నాగేశ్వరావుల అధ్యక్షతన సభ జరిగింది.ఈ సభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అందులో ఇల్లందు మండలం బొజ్జాయి గూడానికి చెందిన రావురి ఉపేంద్రావు భవన నిర్మాణ కార్మిక సంఘంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారని ఐఎఫ్ టుయు జిల్లా కార్యదర్శి కొక్కు సారంగపాణి తెలిపారు.

## మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్ ను పరామర్శించిన మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ఇటీవల ఎ పెండి సైడీస్ (24 గంటల నిప్పి ) కి గురి అయ్యి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఎంపీపీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోయం ప్రసాదును మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు రెడ్యాలపాడు లోని ఆయన నివాసంలో బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోరుకునే వరకు ఇంటిపట్టునే ఉండి విశ్రాంతి తీసుకోవాలని సోయం ప్రసాద్ కు సూచించారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాజీ ఎంపీపీ కి వైస్ ఎంపీపీ దారా తెలిపారు.

## ముచ్చ విజయబాబుని కలిసిన మొహమ్మద్ ఇబ్రహీం



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి ఇల్లందుకు వచ్చిన రాష్ట్ర తెలంగాణ ఐడిసి చైర్మన్ మువ్వ విజయబాబును అఖిలభారత పంచాయతీ పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్ మొహమ్మద్ ఇబ్రహీం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి, 22వ వార్డు కౌన్సిలర్ అంకె పాక నవీన్ కుమార్, పత్తి రంజిత్ కుమార్, డ్రైవింగ్ మాస్టర్ దుబాయ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మోరంపల్లి బంజర సంత రూ 33 లక్షల 50 వేలు



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్ )–** మండల పరిధిలో మోరంపల్లి బంజర వారాంతపు సంత వేలంపాట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. డి ఎల్ పి సుధీర్ ఆధ్వర్యంలో 2025, 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వారాంతపు సంత వేలం రూ 33 లక్షల 50 వేలకు బానోత్ రవీందర్ దక్కించుకున్నారు. వేలం పాట గత నెల 28వ తేదీన నిర్వహించగా సర్కారు పాట రూ 35 లక్షలు ప్రారంభం చేయగా డిపాజిట్ దారులు ఎవరు ఆసక్తి చూపకపోవడంతో కొంత గందరగోళం మధ్యన పాటను వాయిదా వేశారు. బుధవారం నిర్వహించిన వేలంలో డిపాజిట్ దారులు ప్రభుత్వం ద్వారా తగ్గించడంతో వేలంపాటలో పాల్గొన్నారు . పంచాయతీ కార్యదర్శి భవాని గుమస్తా రాజేష్ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన టెన్త్ పరీక్షలు



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** అశ్వారావుపేట మండలంలో 10వ తరగతి పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి. గత నెల 21వ తేదీన ప్రారంభమైన పరీక్షలు సోషల్ పరీక్షతో పూర్తయ్యాయి. విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో మండలం లో అశ్వారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, మండలం లోని సున్నంబట్టి ఆశ్రమ గిరిజన గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 596 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా విద్యాశాఖ అధికారులు, పోలీస్ శాఖ చర్యలు తీసుకున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు పర్యటిస్తూ పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు. చివరి రోజున విద్యార్థులు ఉత్సాహంతో పరీక్షకు హాజరయ్యారు. పబ్లిక్ పరీక్షల నుంచి విద్యార్థులకు ఉపశమనం కలగడంతో విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో కేరింతలు కొడుతూ పరీక్ష హాలు నుంచి బయటకు వచ్చారు. హాస్టల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులు ఇంటిబాట పట్టారు.

## ఖాజా గౌస్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సభకు తరలి వెళ్లిన ఏడవ వార్డు కార్యకర్తలు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** స్థానిక కొత్త బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమానికి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఏడవ వార్డు నుండి కార్యకర్తలు తరలి వెళ్లారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలి

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)–** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశ%శీ% నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తూ బిజెపి, రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తుందని దేశ ప్రజలకు సమాన హక్కులు, సమాన న్యాయం కల్పించాలన్నారు. పాలకులు రాజ్యాంగం ఇచ్చి స్వేచ్ఛను కాలరాస్తున్న నేటి బిజెపి పాలకుల తీరు తీవ్ర అక్షపనియంగా ఉందని రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టుబొట్టు తిండి పూజ అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులను భంగం కల్పిస్తున్నారన్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉన్నదని అందుకే మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మనకు అహింస శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్ముని స్మరించుకుందామని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందామని అందుకే జై బాపు జై భీమ్ జై సంవిందాన్ నినాదం ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కోఆర్డినేటర్ ఏలూరు కోటేశ్వరరావు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పిరినాకిక్ నవీన్ ,, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి ,మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు ,మణుగూరు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య ,కూచిపూడి బాబు, సామ శ్రీనివాస్ రెడ్డి , మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, కుర్రం రవి , గాండ్ల సురేష్, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిది







**సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**సంపన్నులు తినే సన్న బియ్యం పేదలకు అందించామన్న ఎమ్మెల్యే**

**రాజీవ్ యువ వికాసంతో యువతకు ఆర్థిక సాయం**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల మనలను పొందుతున్నామని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం జూలూరుపాడు మండలంలోని లోనమాచిన పేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లాంఛనంగా ప్రారంభించారు. లోన మాచినపేట గ్రామంలోని చౌక దుకాణం డీలర్ బి వీరన్న షాప్ నెంబర్ 3011015 వద్ద రిబ్బన్ కత్తిరించి గ్రామ మహిళలకు ఉచిత సన్న బియ్యం అందజేశారు. అనంతరం జూలూరుపాడు గ్రామం లోని చౌక దుకాణం 3011008 వద్ద రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా పాలన ఏర్పడి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తనను ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు ప్రజలకు ఉచితంగా సంపన్నులు,రాజులు తినే సన్న బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు గిట్టుబాటు ధర రూ 2320 లను కల్పిస్తూ అదనంగా రూ 500 వందలు బోనస్ ఇచ్చి రైతుకు ఎకరాకు రూ 15 వేల ఆదాయం వచ్చేలా ప్రోత్సహించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ప్రజలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రజా పాలనదన్నారు. కాంగ్రెస్ అగ్ర నేత ఎంపీ రాహుల్ గాంధీ పేదలకు సన్న బియ్యం అందించాలనే ఆలోచనను తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచరించారని పేర్కొన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ 7 లక్షల 50 వేల కోట్ల అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి వేసారని ఎమ్మెల్యే విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ కుటుంబం ఆర్థిక విధ్వంసం సృష్టించారని రాందాస్ నాయక్ అన్నారు. నాటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అతి కొద్ది సమయంలోనే రైతులకు రెండు లక్షల రూపాయల లోపు రుణాలను మాఫీ చేసి రైతులను రుణ వి వ ం ం క్ ం ల న ం చే ని ంద న్నా ర ం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి లక్ష రూపాయలు రుణమాఫీ చేసి రైతు లను ఆదుకున్నారన్నారు. కెసిఆర్ రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరయ్యాయని వాటిని ఈ ఆరు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయుతనందించి ఆదుకుంటామన్నారు. మహిళలకు ఉచిత బస్సుప్రయాణం కల్పించామని,ప్రతి ఇంటికి 200 యూనిట్లలోపు కరెంటును ఉచితంగా అందిస్తున్నామన్నారు. స్థానిక గ్రామస్తులను ఇంటికిసంబంధించినకరెంటుకు బిల్లులు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు కరెంటు బిల్లులు రావడం లేదని సమాధానం ఇచ్చారు. వంట గ్యాస్‌కు రూ 500 ల సబ్సిడీ ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఇన్ని ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే తాను ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సేవ చేసుకునే భాగ్యం కలిగిందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ స్వాతిబిందు,ఆర్ఐ ఆదినారాయణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు), కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్,రోకటి సురేష్, ఏఎంసి మాజీ చైర్మన్ సపావట్ నరేష్,సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మల్లెలనాగేశ్వరావు, నున్నా రంగారావు,వేల్పుల నరసింహారావు, దారవత్ రాంబాబు, వందనపు సత్యనారాయణ, రామిశెట్టి రాంబాబు, లచ్చు నాయక్,మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, మంద కిషోర్, కొలిపాక వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక, ఆనంగంటి లక్ష్మి,భోగా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ నిర్ణయం చారిత్రాత్మకం








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఎప్పుడైనా పేదల పక్ష్యాన నిలిచే పార్టీ కాంగ్రెస్ మాత్రయే అని, రేషన్ షాపులు ద్వారా పేదలకు సన్నబియ్యం అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలములోని ప్రొద్దుటూరు, చింతకాని గ్రామములలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని ప్రజలు సంతోషముగా ఉన్నారని చింతకాని మండల తహసీల్దార్ కూరపాటి అనంతరాజు అన్నారు మండలంలోని చింతకాని గ్రామం ప్రొద్దుటూరు,వందనం, రేషన్ షాపుల వద్ద సన్నబియ్యం పథకాన్ని చింతకాని మండల నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమములో మండల పార్టీ అద్యక్షులు అంబటి వెంకటేశ్వర రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ చింతకాని మండల సహకార సంఘం చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు చింతకాని సహకార సంఘం డైరెక్టర్ కిలారు మనోహర్ బాబు పార్టీ అదికార ప్రతినిది కూరపాటి కిషోర్ ఆధ్వర్యంలో పలువురు చిత్రపటాలకు పాలాభి షేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ నాణ్యతలోపం కారణంగా రేషన్ బియ్యాన్ని ప్రతిఒక్కరు వినియోగించుకోలేకపోతు న్నారన్న విష యాన్ని గ్రహించి సన్నబియ్యం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ప్రతి నిరుపేదకు ఆనందదాయకం అని అన్నారు. అదేవిధంగా పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరు పేదవాడి కడుపు నింపే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ ఖమ్మం, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు, పార్టీ మండల మహిళా అద్యక్షురాలు తోటకూరి ప్రగతి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ (ఆర్కే) మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ నాయకులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలుస్తాయి -ఎమ్మెల్యే మట్ట

**-రేషన్ సన్న బియ్యం పంపిణీ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్ట.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక 23 వ వార్డ్ లో శ్రీనివాస్ టాకీస్ రోడ్ లో గలా చౌకదుకాణంలో బుధవారం నాడు రేషన్ సన్న బియ్యం ను సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం అందించటం తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఎంతో సంతోషం గా వుంది అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాత్రమే కాదు ప్రజలు కష్టాలు తెలుసుకొని మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నది అని తెలిపారు... తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు బట్టి , తుమ్మల , పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి మొన్న పామాయిల్ ఫ్యాక్టరి శంకుస్థాపన చేసుకున్నాం త్వరలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా మంత్రులు ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు సత్తుపల్లి ప్రభుత్వం ఆసుపత్రి , కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం జరుగుతుంది అని తెలిపారు..బి ఆర్ ఎస్ పార్టీ గారడీ మాటలు, అబద్దపు మాటలు ప్రజలు ఎవరు నమ్మకండి అని



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు అమలు చూస్తూనే వున్నాము అని అర్హులు కు ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతాయి అని కార్పొరేషన్ ద్వారా ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ యువత కు ఆర్థిక సహాయం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏం అర్ ఓ , ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్స్,సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు సి నాయకులు, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**- కే పి ఆర్ గౌతమ్ పాఠశాలలో...**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఇటీవల ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక కేపిఆర్ గౌతమ్ పాఠశాలలో నిర్వహించిన ఫేర్వెల్ పార్టీలో 10వ తరగతి పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులకు ఆ పాఠశాల యాజమాన్యం, 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసినారు. పదో తరగతి విద్యార్థుల యొక్క అనుభవాలు,విద్య ప్రణాళికలో వాళ్లు చూపిన శ్రద్ధ అంశాలపై మాట్లాడి, రాబోయే రోజుల్లో వారందరికీ ఉజ్వలమైన భవిష్యత్తు,మెరుగైన ఉద్యోగ అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులు ఈ విద్యాసంస్థల వరకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, పాఠశాలను వదిలి వెళ్ళే క్రమంలో భావోద్వేగానికి లోనయ్యారు .అత్యంత బాధతో పాఠశాల ప్రాంగణం



నుంచి బయలుదేరడం,అక్కడికి వచ్చినటువంటి తల్లిదండ్రులకు ఒకింత బాధ కలిగించింది.అనంతరం ఎవరి స్వగ్రామానికి వారు తల్లిదండ్రుల సమక్షంలో చేరుకున్నారు. ఈ క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయి మంచి కోర్సులను తీసుకొని శ్రద్ధతో చదివి,ఉజ్వల భవిష్యత్తుకు కేటాయించుకోవాలని, లక్ష్యంతో చదివితే విజయం మీది అవుతుందని, ఉన్నత స్థాయిలో ఉండి, తల్లిదండ్రులకు,సమాజానికి చదివిన పాఠశాలకు,మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఎం ప్రభాకర్ రెడ్డ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం స్కీమ్ కొరకు నాలుగు కౌంటర్లు ఏర్పాటు

## సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి పురపాలక సంఘం వారు బుధవారం నాడు ప్రకటనను విడుదల చేసినారు. ఈ ప్రకటనలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ , మైనారిటీ, ఇ. బి. సి /ఈ డబ్ల్యూ ఎస్ క్రిష్టియన్ మైనారిటీ కులము యువతి యువకులకు వయస్సు 21 -55 సం.ల వారి ఆర్థిక స్వయం సమృద్ధి సాధించుట కొరకు ఆర్థిక సహాయం కొరకు “రాజీవ్ యువ వికాసం స్కీమ్” ను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది ఇందుకు గాను పురపాలక సంఘం సత్తుపల్లి కార్యాలయం యందు (4) కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు కావలసినవి ధరఖాస్తుతో పాటు పాస్ ఫోటో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు / ఆదాయ ధృవీకరణ పత్రము, కుల ధృవీకరణ పత్రము జతచేస్తు యూనిట్ వివరములు స్పష్టముగా వ్రాయవలెను అని ధరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ: 14-04-2025 అని సత్తుపల్లి కమిషనర్ ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోగలరని తెలియజేసినారు.

# నిజాయితీ చాటుకున్న మధిర ఆర్టీసీ మహిళా కండక్టర్



**మధిర, సూర్య మేజర్గ్ న్యూస్:**
ప్రయాణికుడు మరిచిపోయిన పర్సును మధిర ఆర్టిసి బస్సు డిపో మహిళా కండక్టర్ గుర్తించి కంట్రోలర్ కు అప్పగించి నిజాయితీ చాటుకుంది. వివరాల్లోకెళ్తే బుధవారంమధిర డిపో టీఎస్ 04 యు బి0369 పల్లెవెలుగు బస్సు విజయవాడ నుండి మధిర వస్తుండగా అల్లూరి వెంకట కృష్ణ రావు అనే ప్రయాణికుడు (33)ఎర్రుపాలెం నుండి మధిర కు ప్రయాణం చేస్తూ తన యొక్క పర్సు ను బస్సులో మర్చిపోయినాడు.బస్సు బస్టాండ్ కి వచ్చిన తర్వాత పర్సు బస్సు లో పడి ఉండడం గమనించిన కండక్టర్ ఇ.రాధిక పర్సు చూడగా అందులో అందు రూ. /- ఉనట్లు గమనించి ప్రయాణికుడి కి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి డిపో అధికారుల సమక్షంలో లో ప్రయాణికుడుకి ఆ పర్స్ అందజేశారు.పోయిన పర్సు ను అందజేసినందుకు కండక్టర్కు డిపో సిబ్బందికి ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వేర్పుల. సంఘయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ, ఎధులాపురం నందు వెర్పుల. సంఘయ్య (93) ఇటీవల అనారాగ్యం తో మృతి చెందగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ వారి ఇంటికి వెల్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఏళ్ల వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎధులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,సురేష్,ఉపేందర్, లోకేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# మరణించిన కానిస్టేబుల్‌కు పోలీసుల నివాళులు

**నేలకొండపల్లి -(సూర్య న్యూస్):**



నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బండి క్రిష్ణా మరణ వార్త తెలుసుకున్న ఎస్సై సంతోష్, తోటి పోలీసు సిబ్బంది, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతిని స్వగ్రామైన వైరా మండలం రెబ్బవరంలో అంత్యక్రియలు నిర్వహించారు.

## కండక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్

**కల్లూరు ఏప్రిల్02(సూర్య న్యూస్):**





ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కండక్టర్ వి ఎస్ ఆర్ ప్రసాద్ కుటుంబాన్ని ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్, డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి బుధవారం పరామర్శించారు. ముందుగా వి ఎస్ ఆర్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. మృతుని కుమారుని దగ్గర కూర్చోబెట్టుకొని ధైర్యం చెప్పి మంచిగా చదువుకోవాలని సూచించారు. మృతుని కుటుంబ సభ్యులను సంస్థ వరంగా ఆదుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పరామర్శించిన వారిలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాంతో పాటు సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కల్లూరు కంట్రోలర్ వెంగళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జోనెపోయిన చారిటబుల్ ట్రస్ట్ సేవలు

**-యువతికి వీల్చైర్ వితరణ.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

అనారోగ్యంతో రెండు కాళ్లు చచ్చుపడిపోయిన యువతికి జోలిపోయిన అన్నపూర్ణ వీల్చైర్ ను వితరణగా అందజేశారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని ఎంప్లాయిస్ కాలనీ లో నివాసం వుంటున్న దొంతు రమాదేవి అనే యువతి కి గత ఏడాది అనారోగ్యంతో తన రెండుకాళ్లు చచ్చుపడిపోయి కదలలేని స్థితిలో మంచానికే పరిమితమై ఇబ్బందిపడుతుంది. యువతి తల్లి కి ఆనారోగ్యం, తండ్రి కూలీ పని చేస్తూ భార్య, కూతరుని పోషిస్తుంది. గతంలో అనేక మంది దివ్యాంగులకు వీల్ చైర్లు, ట్రైసైకిలు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జోనెబోయిన అన్నపూర్ణ వితరణగా అందజేశారు. వియం బంజర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మండాలపాడుకు చెందిన ట్రస్ట్ నిర్వహకురాలు జోనెబోయిన అన్నపూర్ణ దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె రూ. 8వేలు విలువైన వీల్చైర్ ను బుధవారం యువతి తండ్రి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగా నిరంజన్ , భూక్య ప్రసాద్ , మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, బుక్య పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టి యు సి ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## - పోస్ట్ ఆవిష్కరణ : టి యు సి ఐ .

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




ఈ నెల 13న వైరా లోనీ కామిశెట్టి కల్యాణ మండపం లో (కామ్రేడ్ ఆడెపు రామారావు నగర్) జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ) ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని మంగళవారం సత్తుపల్లిలో జేవియర్ ఓసీ, సమంత క్యాంపుగ్రూప్ మీటింగ్ , మున్సిపల్ వర్కర్స్ తో గ్రూప్ మీటింగ్ నిర్వహించి మహాసభ పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టియుసిఐ సత్తుపల్లి ఏరియా కమిటీ కార్యదర్శి అమర్లపూడి శరత్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన 400 మంది కార్మిక ప్రతినిధులు జిల్లాలో 7 ఏరియా కమిటీలు, 1 సింగరేణి బొగ్గుబావి బ్రాంచి కమిటీ నుండి మహాసభలకు హాజరవుతున్నారని, ఉదయం 10 గంటలకు కార్మిక మహా ప్రదర్శన పట్టణంలో నిర్వహిస్తునా్నమని, అనంతరం మహాసభ ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత మహాసభల నుంచి కార్మికుల యొక్క సమస్యలపై చర్చించి ఈ యొక్క మహాసభలలో భవిష్యత్ కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. దేశంలో రాష్ట్రంలో సంఘటిత సంఘటనగా కార్మిక వరకు ఎదుర్కొన్న సమస్యలను సవాళ్లను టియుసిఐ ఎప్పటికి అధ్యయనం చేస్తే పోరాడుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మిక చట్టాల సవరణ ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటు కారణకు వ్యతిరేకంగా క్రమంలో కార్మికుల పక్షపాతక నిరంతరం పనిచేస్తుందని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం విద్యుత్ అంగన్వాడీ హమాలి మున్సిపల్ మధ్యాహ్న భోజనం ఆశ వర్కర్లు, కేజీబీవీ భవన నిర్మాణం మిషన్ భగీరథ మోటర్ సింగరేణి గ్రామపంచాయతీ తదితర రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా వారి హక్కుల కోసం పోరాడుతుందని వారు ఈ క్రమంలోనే భవిష్యత్ కార్యాచరణ చర్చించడం కొరకు ఈనెల 13వ తేదీన వైరా పట్నంలో జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి కార్మికుల్లో కొంత పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. . ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కర్స్ పూచ్చి రవి పుల్లారావు ,ప్రతాప్ ,పోతురాజు, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ కట్ల ప్రసాదు ,గేగా సురేష్, కనకయ్య, మల్లికార్జున రావు,తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభు త్వం ఉగాది, రంజాన్ శుభ సందర్భంగా రాష్ట్రంలోని రేషన్ షాపులలో సన్నబి య్యం అందించే ప్రక్రియను ప్రారంభించింది. ప్రభుత్వం ఇప్పుడు సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలకు ఆపన్న హస్తం అంది స్తోంది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నా కాంగ్రెస్ మేనిఫె స్టో ఇచ్చిన ఒక్కో హామీని నెరవేరుస్తోంది. అందులో భాగంగా ఇప్పుడు పేదలందరూ తృప్తిగా భోజనం చేసేలా దేశంలోనే తొలిసారిగా రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించింది అని తెలంగాణ జడ్పిటిసి సంఘం మాజీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ అన్నారు తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో బుధవా రం ఆయన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వం రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇస్తామని ప్రకటనలకే పరిమితమయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఆచరణలో చేసి చూపిస్తోంది. సన్నబియ్యం పంపిణే కాకుండా కొత్త కార్డులు జారీ చేయడంలో కూడా బీఆర్ఎస్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది.

పదేళ్ల కేసీఆర్ పాలనలో 50వేల కొత్త కార్డులు కూడా ఇవ్వలేదు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఈ పెం డింగ్ దరఖాస్తులను పరిష్కరించడంతో పాటు మరిన్ని కొత్త కార్డు ఇస్తూ సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపించింది అని అన్నారు.సంక్షేమం, అభివృద్ధి సమానం గా అందించడం కాంగ్రెస్‌తోనే సాధ్య మని విశ్వసించే పేదల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలందరూ కడుపు నిండా తృప్తిగా తినాలనే సంకల్పంతో 'ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు, వారందరికీ సన్న బియ్యం' కార్యక్రమాన్ని చేపట్టింది. మతసామరస్యానికి మారుపేరైన తెలంగాణలో ఉగాది, రంజాన్ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం ప్రారంభించింది. పేదలకు అండగా, పేదల పక్షపాతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసినట్లు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేలా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మద్దలపల్లి మార్కెట్ డైరెక్టర్ నల్లమల ప్రతాప్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ వంగూరి మౌనిక . మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు గోవింద వినోద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపూడి రాము ఆర్తి మల్ల లక్ష్మీనారాయణ బెల్లం జగన్మోహన్ బెల్లం విజయ గారు గద్దల సుధాకర్ గోవింద రామయ్య గోవింద ఉప్పలయ్య గోవింద బిక్షం గుంతేటి వెంకటేశ్వర్లు రెంటాల రవి గుంతేటి గోపి రొండ్ల ఆంజనేయులు చెరుకుపల్లి మధు గోవింద శ్రీకాంత్ గంట కోటయ్య గోవింద ఉప్పలయ్య గోవిందా రామయ్య మరియు ఎర్రగడ్డ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటాపురం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

## -పేదలకు సన్నబియ్యం ప్రభుత్వ వరం



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్,సిపిఎం, నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడిపూడి బుచ్చిరామయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులతో ఆర్థిక ఇబ్బందులు పడితున్నా, సంక్షేమపథకాలు ప్రభుత్వానికి భారమేన ప్రజాసంక్షేమాన్ని విడేది లేదన్నారు. ప్రజలకు ఆర్థిభారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను పెంచటమే సన్నబియ్యం పంపిణి ప్రధాన ఉద్దేశమన్నారు. పంపిణీ సందర్భంగా గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో విజయవంతంగా అమలు చేస్తున్న గ్రామ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య గ్రామ శాఖ అధ్యక్షులు కందుల బాలచందర్ ఉపాధ్యక్షులు గంట వెంకట్రావు, సిపిఎం పార్టీ సినీయర్ నాయకులు కందుల భాస్కరరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు గంట కృష్ణ, సేవాదళ్ అధ్యక్షులు చిర్ర శ్రీను, కట్ల సత్యనారాయణ, షేక్ మదార్ బీ, కట్ల కాంతారావు, ఉరిమల్ల వెంకటేశ్వర్లు, చుంచు వీరబాబు,బంక వెంకటేశ్వర్లు, బంక సైదులు, బంక గురవయ్య, రెంటాల లక్షమయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం (సూర్య బ్యూరో): శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగ తుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికా రికంగా నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, గౌడ సంఘం నాయకులు మిత్రు గౌడ్, అంజయ్య, ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కలెక్టరెట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మావల్లగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో ఫైనల్ లెవెల్ ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షా ఫలితాలు వెల్లడి



ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

ఖమ్మం పట్టణంలోని మామిల్లగూడెం శ్రీ చైతన్య పాఠశాల యందు నిర్వహించిన ఫైనల్ లెవెల్ ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్ష ఫలితాలు వెల్లడించడం జరిగింది. ఈ ఫలితాల్లో మామిళ్లగూడెం బ్రాంచ్ కి చెందిన 94 మంది పిల్లలు ఎంపికయ్యారు ఇందులో ఆరవ తరగతి విద్యార్థి తరుణశ్రీ మొదటి బహుమతి మరియు నాల్గవ తరగతి విద్యార్థి శశాంత్ మూడో బహుమతి , తొమ్మిదవ తరగతి విద్యార్థిని కార్తీక సిరి నాల్గవ బహుమతి , ఐదో తరగతి విద్యార్థిని ఆరాధ్య ఐదో బహుమతి మరియు ఎనిమిదో తరగతి అకిరా నందన్ ఐదవ బహుమతి గెలుచుకోవడం జరిగింది . మిగిలిన విద్యార్థులకి 19 స్పెషల్ అండ్ కన్సోలేషన్ బహుమతులు ,16 గోల్డ్ మెడల్ , 59 కన్సోలేషన్,మెరిట్ సర్టిఫికెట్ మరియు గోల్డ్ మెడల్ గెలుచుకోవడం జరిగింది .డైరెక్టర్ శ్రీ విద్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు వారి ప్రతిభను చాటడంలో కృతకృత్యులయ్యారని, ప్రతి పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థులను సన్నద్ధం చేయడంలో యాజమాన్యం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం చేతన్, హై స్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు ప్రిన్సిపాల్ నీరజ, డీన్ సైదులు బాబు, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి,ప్రైమరీ ఇన్చార్జ్ హారిక, ఐ ఎన్ టి ఎస్ ఓ ఇంచార్జ్ మానస , విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంత్రి పొంగులేటి దంపతులు





ఖమ్మం (సూర్య బ్యూరో): శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు బుధవారం ఉదయం దర్శించుకున్నారు. మంత్రి దంపతులకు ఆలయ రాజగోపురం వద్ద అర్చకులు, ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీర్వచన మండపంలో మంత్రి దంపతులకు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు, స్వామివార్ల ఫొటోను అందజేశారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి.....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం సరఫరాపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం (సూర్య బ్యూరో): రాజీవ్ యువ వికాసం పథకాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం సరఫరాపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆన్ లైన్ లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని లేదా ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ యూనిట్లు లభిస్తాయని అన్నారు. అభ్యర్థులకు వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 ఏళ్ళ వయస్సు ఉండాలని, వ్యవసాయ యూనిట్లకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ లేదా ఆధాయ ధృవీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులకు అవసరమైన సర్టిఫికెట్లు వెంటనే 3 రోజులలో జారీ చేసేలా తహసీల్దార్ లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.మండల జనాభా, గ్రామ జనాభా అనుగుణంగా కేటాయించిన లక్ష్యాల ప్రకారం యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. స్క్రూటినీ యూనిట్ లో స్పెషలిస్ట్ అధికారులను సైతం ఉంచుతామని అన్నారు. సెక్టార్ వారీగా అభ్యర్థులకు అవసరమైన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. డాక్యుమెంట్ కారణంగా ఎవరికి యూనిట్ ఆపడం జరగదని కలెక్టర్ తెలిపారు. బ్యాంక్ లింకేజీ రుణాలు కూడా తప్పనిసరిగా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు అనవసరంగా తిరస్కరించడానికి వీలు లేదని అన్నారు. అభ్యర్థులకు అవసరమైన శిక్షణ అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి రేషన్ షాపులో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడానికి చర్యలు చేపట్టామని అన్నారు. రేషన్ డీలర్ల ఓనర్ షిప్ రీ-వెరిఫికేషన్ చేస్తామని, సరిగ్గా పని చేయని రేషన్ డీలర్లపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.రేషన్ బియ్యం పక్కదారి పట్టడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. లబ్దిదారులకు ఎవరైనా సన్న బియ్యం కాకుండా నాణ్యత లేని బియ్యం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎన్ విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ప్రింట్, ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలి....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -చలివేంద్రాల సమర్థ నిర్వహణకు చర్యలు**
**-క్రమపద్ధతిలో ప్రభుత్వ కార్యాలయాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలి**
**-ప్లాస్టిక్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం (సూర్య బ్యూరో): ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్లాస్టిక్ నియంత్రణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండలాల్లో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఏప్రిల్ తర్వాత మండల స్థాయి కార్యాలయాల్లో ఎక్కడా ప్లాస్టిక్ వాడ వద్దని కలెక్టర్ తెలిపారు. మండలంలో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరా నాణ్యత తనిఖీ చేయాలని అన్నారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో బస్ స్టాప్, ఆటో స్టాండ్ ల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో అధికారులు ఓపికతో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, బిసి సంక్షేమ అధికారి జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నేషనల్ డిజైన్ సెంటర్ స్థాపనకు కేంద్రం సహకరించాలి



**- తద్వారా..మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలతో ఆర్థిక వృద్ధి, ఉపాధి అవకాశాల పెంపునకు చేయూతనివ్వండి ,-377 నిబంధన కింద పార్లమెంట్ లో ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

ఖమ్మం (సూర్య బ్యూరో): తెలంగాణలో నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ డీసీ) స్థాపనకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కోరారు. 377 నిబంధన కింద ఈ మేరకు బుధవారం లోక్ సభలో ప్రస్తావించారు.కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖల మంత్రిని ఖమ్మం ఎంపీ కోరిన అంశాలు ఇలా.. తెలంగాణ ప్రభుత్వం నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక పోటీతత్వాన్ని ప్రోత్సహించేందుకు నేషనల్ డిజైన్ సెంటర్ నెలకొల్పాలని ప్రతిపాదిస్తోంది. సాంకేతిక పరంగా, హస్తకళలకు కేంద్రంగా తెలంగాణ అనువైన ప్రదేశం. ఎన్ డీసీ ద్వారా పరిశ్రమలు, స్టార్టప్‌లు కళాకారులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, మరియు పరిశోధన సేవలను అందించే అత్యాధునిక సదుపాయం లభిస్తుంది. ఉత్పత్తి నాణ్యత మరియు మార్కెట్‌ను చేరుకోవడంలో సహాయపడటం దీని లక్ష్యం. తెలంగాణ యొక్క బలమైన చేనేత, వస్త్ర మరియు హస్తకళా సంప్రదాయాలు, పెరుగుతున్న ఐటీ రంగాలతో కలిపి, ఆధునిక నైపుణ్యాలకు వారధిగా, సరైన గమ్యస్థానంగా ఉంటుంది. దీని ఏర్పాటుకు..అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తెలంగాణలో ఎన్‌డీ సీ ని ఏర్పాటు చేయడం వల్ల మేక్ ఇన్ ఇండియా, మరియు ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలతో ఆర్థిక వృద్ధి, ఉపాధిని పెంపొందించడానికి దోహదం చేస్తాయి అని.. పేర్కొంటూ.. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం పరిశీలించి..సానుకూల నిర్ణయం ప్రకటించాల్సిందిగా కోరారు.

# రాజీవ్ యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.....







**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ,-మండల కార్యాలయాల్లో ఆన్ లైన్ దరఖాస్తుల నమోదుకు సహాయకుల ఏర్పాటు, -లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలి**
**-రాజీవ్ యువ వికాసంపై మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాజీవ్ యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, రాజీవ్ యువ వికాసంపై అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివిధ కార్పొరేషన్ల క్రింద 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఓబిఎంఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ ను మంచి కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్ తో ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునేందుకు సహకారం అందించాలని అన్నారు.



గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ లపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆధార్, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాలు మాత్రమే యాక్సెప్ట్ చేయడం జరుగు తుందని, లబ్దిదారులకు అర్హత ఉంటే తహసిల్దార్ ఫాస్ట్ ట్రాక్ లో అవస రమైన సర్టిఫికెట్ జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్దిదారులకు అవసరమైన బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలని అన్నారు. మనకు వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి ప్రాక్టికల్ గా నడిచే యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్దిదారులకు నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రజావాణి తరువాత సమావేశం నిర్వహించి దరఖాస్తుల స్క్రూటినీ, చేపట్టాల్సిన చర్యల పై చర్చించాలని అన్నారు.సెక్టార్ స్పెసిఫిక్ యూనిట్ లను సంబంధిత అధికారులు తప్పనిసరిగా సర్టిపై చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 14 తర్వాత రాజీవ్ యువ వికాసం క్రింద వచ్చిన దరఖాస్తులు, ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.మండల స్థాయిలో ధృవీకరించిన దరఖాస్తులలో కొంత శాతం జిల్లా స్థాయి అధికారులు మరొకసారి పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. జూన్ నెల నాటికి యూనిట్ల గ్రౌండింగ్ కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం సంబంధిత లబ్ధిదారులు లేదా కుటుంబ సభ్యులు మాత్రమే దరఖాస్తు చేయాలని, ఇతరులు దరఖాస్తు చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పబ్లిక్ తో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో ఓపిక ఉన్న అధికారులను పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, బ్యాంక్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సియూ భూముల విషయంలో తప్పుడు ప్రచారం తగదు

**-కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదు**
**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ**

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**

అంతర్జాతీయ సంస్థలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిఎం రేవంతర్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంత మంది రాజకీయ కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో ఇంచు భూమిని సైతం ముట్టుకోమని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. అబద్ధాల మీద బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని ప్రభుత్వం లాగేసుకుంటున్నట్లు దుష్ప్రచారం జరుగుతోందని, వాస్తవాలు ప్రజలకు తెలియాలని స్పష్టం చేశారు. 2004లో 400ఎకరాలను ఐఎంజీ భారత్‌కు అప్పటి ప్రభుత్వం అప్పగించిందని, దానికి బదులుగా అప్పటి ప్రభుత్వం గోపన్‌పల్లిలోని 397 ఎకరాలు హెచ్‌సియూకి ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లీ రావుకు చెందిన ఐఎంజీ భారత్ అనే ఫ్రాడ్ కంపెనీకి ఇచ్చిన భూ ఒప్పందాన్ని



2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఆ సంస్థ కోర్టుకు వెళ్లగా ప్రజల ఆస్తి ప్రజలకే ఉండాలని ప్రభుత్వం పోరాటం చేసిందన్నారు. సిఎం రేవంత్ ప్రభుత్వం కొట్లాడి కేసు గెలిచిందని వెల్లడించారు. బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే వనమా స్థాయి మరిచి మాట్లాడుతున్నారని, అవినీతి, అక్రమాలకు పాల్పడ వాళ్ళ గురించి ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. దళితబంధు పేరిట రాంబంధువుగా మారి అమాయక దళిత ప్రజలను మోసం చేసిన చరిత్ర మీదని విమర్శించారు. కాంగ్రెస్ భిక్షతోనే నేడు ఈ స్థాయిలో ఉన్నారని మరవకూడదని హితవు పలికారు. ఇక మీద కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవిప్రసన్న, రైల్వే బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి, మండే హనుమంతరావు, జిల్లా యువనజ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, నియోజకవర్గ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, నాయకులు సుందర్‌రాజు, రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయి

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం టౌన్, సూర్య, (మేజర్ న్యూస్)-**



క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొంది స్తాయని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో బుధవారం నుంచి ప్రారంభమైన భద్రాద్రి కొత్తగూడెం ప్రీమియం లీగ్ (బీకేపీఎల్) క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా యెర్రా కామేష్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పోటీల్లో అయినా గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించలని, ఓడిన వారు మరింత పట్టుదలతో ఆడుతూ గెలుపు దిశగా అడుగులు వేయాలన్నారు. క్రీడలను ప్రోత్సహించడం క్రీడాకారులను అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రతీ సంవత్సరం క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. క్రికెట్ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ముందుగా టోర్నమెంట్ జెర్సీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ ఛైర్మన్ తాళ్లూరి హరిబాబు, రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షుడు యెర్రా సర్వేశ్, దేవర్ల రాజు, లింగేష్, రాజ రమేష్, కె.నగేష్, ధనుంజయ్, యశ్వంత్, కాశీ తదితరులు పాల్గొన్నారు

# జర్పుల కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం డిమాండ్**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని వినోభ నగర్ గ్రామంలో ఆడ మగ మొక్కజొన్న పంట వేసి..ఆ కంకులను తిని చనిపోయిన జర్పుల కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం డిమాండ్ చేసారు.బుధవారం వినోభ నగర్ గ్రామంలో కృష్ణ కుటుంబాన్ని మాస్ లైన్ జిల్లా ప్రతినిధి బృందం పరామర్శించారు.అనంతరం ముద్దా బిక్షం మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు చెందిన విత్తనాలు గ్రామాల్లోకి వచ్చి రైతుల జీవితాలను చిదిమేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.కృష్ణ ఆడ మగ మొక్కజొన్న విత్తనాలను సాగు చేసి చేను వద్ద కాపలా కాస్తున్న సమయంలో కంకులు తినడంతో మృతి చెందాడని,తినే పంట కూడా విషంగా మారి నేడు రైతులను బలి తీసుకుంటున్నాయన్నారు.కార్పొరేట్ కంపెనీలు విత్తనాలు తయారు చేస్తూ రైతులకు దిగుబడి లేకుండా నష్టపోతున్న పరిస్థితిని పట్టించుకోకుండా విస్మరిస్తున్న తీరు సరైంది కాదని విమర్శించారు.కృష్ణ మృతితో ఆ కుటుంబం దిక్కులేని స్థితిలో ఉన్నదని ఇద్దరు చిన్నపిల్లలు భార్య తల్లి నాయనమ్మ అనాధలుగా మారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పంటల సాగు చేస్తున్న సమయంలో వ్యవసాయ,రెవిన్యూ శాఖ



పర్యవేక్షణ లోపించడంతో వల్లే ఇటు వంటి ఘటనలు జరుగుతున్నాయని ,తక్ష ణమే వ్యవసాయ,రెవెన్యూ శాఖ అధికా రులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ,ప్రభుత్వం కృష్ణ కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ముద్దా బిక్షం డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ,అమర్లపూడి రాము,జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ,డివిజన్ నాయకులు పెద్ద బోయిన సతీష్,మండల నాయకులు లింగాల వీరభద్రం,తోటకూరి నరేష్,ఇరప రాజు,రైతులు అనిల్,గుగులోతు కృష్ణ,గోపా,ఈశ్వర్,హరి సింగ్ పాల్గొన్నారు.

## తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవం పాపన్న గౌడ్

**-ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

బహుజన ఉద్యమ నాయకుడు బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని పెనుబల్లి, వియ్యం బంజర్, గంగదేవి పాడు, తాళ్లపెంట గ్రామాల్లోని గౌడ సంఘం నాయకులు, బహుజన నాయకులు పాపన్న గౌడ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.విఎం బంజర్ - పెనుబల్లి గ్రామాలలో వంగ ముత్యాల బంజర్ గ్రామంలో అంబేద్కర్ సెంటర్, పెనుబల్లి గ్రామంలో మండల అభివృద్ధి కార్యాలయం ఎదురుగా గత సంవత్సరం ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భారీ విగ్రహల వద్ద వి.ఎం బంజర, పెనుబల్లి గౌడ్ సంఘ నాయకులు, విగ్రహ నిర్మాణ, నిర్వహణ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిచారు. వియ్యం బంజర్ గ్రామంలోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి బిఆర్ఎస్ మండల నాయకులు పెనుబల్లి మాజీ ఎంపీటీసీ కోటగిరి సుధాకర్ బాబు హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. పెనుబల్లి మండలంలోని బహుజన నాయకులు, గౌడ సంఘ పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు గౌడ, బహుజన నాయకులు మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణ వీరుడని అన్నారు. బడుగు బలహీన వర్గాల తెలంగాణ ప్రజల ఆత్మగౌరం కోసం ఉద్యమించి పోరాడిన వీరుడు అని అన్నారు. తెలంగాణలో మొగల్ సామ్రాజ్య విస్తరణను అడ్డుకుని పోరాడని అన్నారు. అతి సామాన్యమైన జీవితం నుంచి మొగలాయిలను ఎదిరించి రాజ్యస్థాపన చేసి పరిపాలించిన మహోన్నత వ్యక్తి సర్వాయి పాపన్న గౌడని కొనియాడారు. సామాన్య కల్లు గీత కార్మికుడు సైన్యాన్ని సమకూర్చి ఆనాటి నియంత పాలకులను ఎదిరించి పోరాడి రాజ్యాలు



స్థాపించి పరిపాలించడం పాపన్న గౌడ్ కే సాధ్యమైందని అన్నారు. పెనుబల్లి గ్రామంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి పెనుపల్లి గ్రామ గౌడ సంఘం నాయకులు సంఘం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ నాయకులు మాట్లాడుతూ... ఉద్యమాలతోనే బహుజనను తమ హక్కులను కాపాడుకోగలరని అన్నారు. బహుజనుల, బిసి లు రాజకీయంగా, ఆర్థికంగా వెనకబడే ఉన్నారని బహుజనులు ఏకమై ఉద్యమిస్తేనే అభివృద్ధి సాధ్యమవ ుతుందని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉద్యమ పోరాటాలు, ఆశయ సాధనల స్ఫూర్తితో బహుజనలు, బీసీ సంఘాలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంది వెంకటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరావు, చీపి వెంకటేశ్వరరావు, వియ్యం బంజర లో పాపన్న గౌడ్ విగ్రహ దాతలు వేముల నరసింహారావు, వేముల బాబురావు, విగ్రహ కమిటీ చైర్మన్ వంగా గిరిజాపతి, చలమాల హైమావతి, చలమాల విఠల్రావు, కనగాల సాంబశివరావు, కొప్పుల గోవిందరావు, మేకతొట్టి కాంతయ్య, పంతంగి వెంకటేశ్వరావు, అన్నపురెడ్డి శ్రీనివాసరావు, బజ్జూరు వెంకటేశ్వరావు, వేముల కృష్ణయ్య, వంగ సురేష్, పులిచెర్ల నాగ ప్రసాద్, వంగా చెన్నారావు, దొంతు మాధవరావు, వేముల రవికుమార్, గోదా శ్రీనివాసరావు, తడికమల్ల చిరంజీవి, బొర్రా వెంకటేశ్వరావు, మల్లెల రాజా, చిలక బత్తుల చెన్నారావు, చింత అనిల్, వేముల కృష్ణయ్య, మరియు చంద్రశేఖర్, షేక్ అబ్దుల్,చిట్టూరి సత్యనారాయణ, జాఫర్ అలీ, గోపిశెట్టి వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి వేడుకలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**

**-ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహణ**

**-భక్త రామదాసు కళాక్షేత్రం వేదికగా మహనీయుల జయంతి వేడుకలు నిర్వహణ**

ఖమ్మం (సూర్య బ్యూరో):



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఉదయం 9.00 నుంచి 9-30 గంటల వరకు ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14 న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 10-30 గంటలకు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14 న బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహనీయుల జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్ని సంఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు

**-ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది**

**-జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే**

**-యూనివర్సిటీ భూములు, అడవులు, పక్షులు అందమైన వృక్షాలు, ప్రకృతిని కాపాడాలి**

**-400 ఎకరాల భూమి విక్రయాన్ని విరమించుకోవాలి**

**-విద్యార్థులపై లాటీ చార్జీ చేయడాన్ని ఖండిస్తున్నాం, -సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

వైరాసూర్యమేజర్ న్యూస్::




అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, లాటీ చార్జీలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, యూనివర్సిటీల భూములు, అడవులు, పక్షులు అందమైన వృక్షాలు, ప్రకృతిని కాపాడాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమి విక్రయాన్ని విరమించుకోవాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాటీ చార్జీ చేయటాన్ని, విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపిన సిపిఐ(ఎం) పార్టీ, ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ జీవ వైవిధ్యం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, లేకపోతే ప్రజల మనుగడ ప్రమాదంలో పడుతుందని, విభిన్న రకాల వృక్షాలు, పక్షులు, జంతువులు, జలచరాలు, క్షీరదాలకు నిలయమై హైదరాబాదుకు ఊపిరితిత్తులు లాగా స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అమ్మడాన్ని ప్రకృతి ప్రేమికులు, మేధావులు, ప్రజాస్వామ్య వాదులు వ్యతిరేకించాలని కోరారు. ప్రభుత్వం అమ్ముతున్న 400 ఎకరాల భూమిలో 734 రకాలకు చెందిన నాలుగు లక్షల వృక్షాలు, 223 రకాల జాతులకు చెందిన పక్షులు, నక్షత్ర తాబేళ్లు, జింకలు, దుప్పులు, నెమలు జీవ వైవిధ్యంతో నివసిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తున్న అడవులు ఉన్నాయని తెలిపారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం ఉపయోగించాల్సిన భూములను ప్రభుత్వం తమ మనుగడ కోసం అమ్ముకోవడం తగదని హితవు పలికారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు అనుసరిస్తూ ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెంచిందని విమర్శించారు. విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించి మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడాన్ని, శాంతి యుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాటీ చార్జీ చేయడాన్ని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థులు, నాయకుల మీద పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన విద్యార్థులు, సిపిఎం నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, నాయకులు తోట నాగేశ్వరావు, పారుపల్లి కృష్ణారావు, తూము సుధాకర్, రాచబంటి భత్తిరన్న, హరి వెంకటేశ్వరావు, కామినేని రవి, సంక్రాంతి పురుషోత్తమరావు, యనమద్ది రామకృష్ణ, తాళ్లూరి నాగేశ్వరరావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, మాడపాటి వెంకటి, కురుగుంట్ల శ్రీనివాసరావు, వెల్లుల మైఖేల్, నల్లమల కోటేశ్వరావు, పాసంగులపాటి చలపతిరావు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-డి సి యం యస్ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్,తహశీల్దార్, ఏవో**



కల్లూరు ఏప్రిల్ 2(సూర్య న్యూస్):

మండల పరిధిలో లింగాల గ్రామ పంచాయితీ నందు డి సి యం యస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, తహశీల్దార్ పులి సాంబశివుడు, వ్యవసాయ అధికారిణి రూప బుధవారం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంటకు కనీస మద్దతు ధర పొందాలంటే ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, చెత్త, తాలు, మట్టి పెడ్డలు, రాళ్ళు లేకుండా శుభ్రపరచాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు, చెల్లింపులలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆన్ లైన్ విధానాన్ని తీసుకువచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు చేసి నేరుగా రైతు బ్యాంక్ ఖాతాలోనికి ధాన్యం డబ్బులు జమచేయబడునని అన్నారు. కావున ధాన్యాన్ని డిసిఎంఎస్ ద్వారానే అమ్మకాలు చేసి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఏఈఓ పవన్ కళ్యాణ్, ఏఎంసి డైరెక్టర్ దేవరపల్లి నాగమణి, దేవరపల్లి శ్రీను, బత్తుల రాము, సెంటర్ ఇన్చార్జి మునిగంటి కృష్ణయ్య, బైర్ల కాంతారావు, తోట సుబ్బారావు, ఉబ్బన బాబురావు, పెదబోయిన శ్రీనివాసరావు, రాజబోయిన శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## భూముల వేలంపాటలు నిలిపివేయాలి - సిపిఎం

– అక్రమ అరెస్టులు నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ప్రభుత్వ భూములను రాష్ట్ర ప్రభుత్వం విక్రయించడానికి వ్యతిరేకిస్తున్న సిపిఎం నాయకులను అరెస్టు చేయడం నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మను విఎం బంజర్ రింగ్ సెంటర్లో దగ్ధం చేశారు. ప్రభుత్వ భూములు కాపాడాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విటల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను విక్రయించేందుకు ఏర్పాటు చేసుకున్న వేలంపాటలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు, అరెస్టు చేసిన సిపిఎం నాయకులను విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, కండె సత్యం, చిలకా రామచంద్రుడు పాల్గొన్నారు.

## కూసుమంచిలో రామాలయంకు మిల్లు యజమాని విరాళం

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...



మండల కేంద్రంలోని కూసుమంచి గ్రామంలో శ్రీ సీతా రామచంద్రస్వామి రామాలయం నిర్మాణానికి స్థానిక శ్రీవెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్ యజమాని ఆర్థిక విరాళం చేశారు. కూసుమంచి గ్రామంలో భారీ వ్యయంతో రామాలయంను పునఃనిర్మాణం చేస్తుండగా, ఆలయ నిర్మాణానికి భక్తులు, వ్యాపారులు స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తున్నారు. అందులో భాగంగానే కూసుమంచి గ్రామంలోని ఎస్బీఐ బ్యాంక్ వెనుక ఉన్న శ్రీ వెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్ యజమాని, నేలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ బోనగిరి రాజేష్ రామాలయం నిర్మాణానికి రూ. 2లక్షలను విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ కి బుధవారం ఆ నగదును అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు చెన్నా మోహన్, బారీ వీరభద్రంవెంకటమ్మ, బెల్లంకొండ వెంకన్న, నాగులు, వీరెల్లి వెంకటేశ్వర్లు, చంద్రయ్య, వి.వెంకన్న, నాగిరెడ్డి తదితరులు.

## అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు...తాళ్ళపల్లి

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాలు రాష్ట్రప్రభుత్వం అమ్మివేయడాన్ని ఆ యూనివర్సిటీ లో చదువుకొనే విద్యార్థులు అడ్డుపడితే పోలీసులు పెద్ద ఎత్తున విద్యార్థులను హింసించి అరెస్టులు చేసినందుకు యూనివర్సిటీ ముట్టడికి పిలువు ఇస్తే రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ( ఎం) శ్రేణులను అరెస్టులు చేయడం అత్యంత దుర్మార్గమని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు తాల్లపల్లి.కృష్ణ ఆరోపించారు.ప్రభుత్వ చర్యలు వ్యతిరేకంగా మండలంలో గల ఆపార్టీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తాళ్లపల్లి.కృష్ణ మాట్లాడుతూ...హెచ్ సి యు భూములు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి పెద్ద మొత్తంలో ప్రజాధనం కాజేయాలని రాష్ట్ర ప్రభుత్వం పూనుకొంది.ప్రజా ఉద్యమాలతో ఆవిదమైన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను అడ్డుకొంటాం అనిపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మండల కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాస్ రావు, జోనెబోయిన అంజయ్య, తేజావత్ సీతారాములు,షేక్ అఫ్జల్, బుర్రి గోపయ్య,పెదమల పద్మిని తిలకం, కొచ్చెర్ల కుమారి, లింగాల డెవిడ్ విజయరాజు, చల్లా వెంకట్ నారాయణ, జట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):




ఖమ్మం నియోజకవర్గంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఖమ్మం నగరంలోని 18వ డివిజన్లో కార్పొరేటర్ లక్ష్మి మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నియోజకవర్గ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కోఆర్డినేటర్, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి గారు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ యాత్ర ప్రాముఖ్యతను వివరించారు.అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు క్షమించరానివని,అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ యావత్ దేశం తీవ్రంగా ఖండించింది. స్పీకర్ కు, ప్రధాన మంత్రికి చెప్పినా పట్టించుకోలేదన్నారు.గాంధీ విగ్రహం దగ్గర ధర్నా చేసినా పట్టించుకోలేదని, కాబట్టి నేరుగా ప్రజల ముందుకే తీసుకెళ్ళే ప్రయత్నంగా ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనలమేరకు , గౌరవ మంత్రి, ఖమ్మం నియోజక వర్గ ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వర రావు అధ్యక్షతన ఖమ్మం నగరంలో 18 వ డివిజన్ లో యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు.మనదేశ ఉజ్వల భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ప్రజలను కోరారు.బీజేపీ రాజ్యాంగ మార్పు కుట్ర ప్రజలకు తెలియజేయాలి. గత ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే వారు అని అన్నారు.మనకు అహింస, శాంతి సిద్ధాంతాలను అలవరచిన మహాత్ముణ్ణి స్మరించుకుందామని రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వాన్ని, వారి ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐడియాలజీ, మహాత్మా గాంధీ సిద్ధాంతాలు కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ప్రయాణానికి మార్గదర్శకాలని, వాటిని సమాజంలో బలంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు.అదే విధంగా, గ్రామ స్థాయి నుంచి మున్సిపాలిటీ స్థాయి వరకు, ప్రతి బూత్, ప్రతి డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి, అప్రజాస్వామికంగా పాలన సాగించిందని, ఆ అవాస్తవాలను బహిర్గతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతగానో అవసరమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టబోయే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఏఐసీసీ సందేశం, టీపీసీసీ ఆదేశాలను అనుసరించి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతి మారుమూల గ్రామంలో ప్రచారం నిర్వహించాలని, ప్రతి కార్యకర్త కంకణబద్ధుడై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా ముక్తార్ జోహార, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, 1 టౌన్ ఇంచార్జి మహ్మద్ ఖాదర్,కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి, మేడా వేంకటేశ్వరరావు,జిల్లా ఆర్. టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, షేక్ ఖాదర్,బాణాల లక్ష్మణ్, పట్టాభి, షేక్ పాషా, సంపటం నరసింహరావు, కందుల శ్రీనివాస్, ప్రతిభారెడ్డి, చంద్రిక, జ్యోతి, లక్ష్మి, జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, మదా రి సైదారావుశివ. కుమార్, షేక్ పాషా, కందుల శ్రీను. తుపాకుల శ్రీను. కృష్ణారెడ్డి. కూరపాటి ఉదయ్. డివిజన్ ప్రజలు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేషన్ షాపుల వద్ద మోడీ ఫోటో ఏర్పాటు చేయండి

-కేంద్ర సహాయంతోనే సన్న బియ్యం పంపిణీ

– జిల్లా కలెక్టర్ కు బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి వినతి

– ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కేంద్రానిదే.

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



– కేంద్ర సహాయంతోనే సన్న బియ్యం పంపిణీ

రాష్ట్రంలోని రేషన్ షాపుల వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటోతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ను కోరారు. కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ప్రజలకు వివరించేందుకు ఈ చర్య తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా కలెక్టర్ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి, కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయబడుతున్న సన్న బియ్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని, దీనిని నిలువరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత రేషన్ పంపిణీ కార్యక్రమంలో ప్రధాన భాగస్వామ్యం కేంద్రానిదేనని కోటేశ్వరరావు తెలిపారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం దీన్ని పూర్తిగా తన పేరుతో ప్రచారం చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. "ప్రతి రేషన్ షాప్ వద్ద మోడీ ఫోటోతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, కేంద్రం అందిస్తున్న సహాయాన్ని ప్రజలకు తెలియజేయాలి. ఇందులో నిజమైన ధ్రువీకరణ ఉండాలి" అని ఆయన పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ బీజేపీ నాయకుల వినతిని స్వీకరించారు. రేషన్ షాపుల వద్ద ప్రధాని మోడీ ఫోటో ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



వంగాముత్యాల బంజర్ 1 వ 2వ నెంబర్ చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వియం బంజర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించటం తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఎంతో సంతోషంగా వుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చుకుంటూ రాష్ట్ర ప్రజల కష్టాలు తెలుసుకొని మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నదని కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, భూక్య పుల్లయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య ప్రసాద్, తేజావత్తు బాజీ నాయక్, భూక్యరాంజ గంధం దుర్గయ్య, కవిరాజు, పెనుబల్లి మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు రామారావు, వియ్యంబంజర్ రేషన్ డీలర్లు 1, 2 తేజవత్ నరసింహులు, భూక్య శ్రీను , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని ఎంఈఓగా సాలాది రామారావు.....



చింతకాని సూర్య మేజర్ న్యూ:-

చింతకాని మండల విద్యాశాఖ అధికారిగా నూతనంగా ప్రొద్దుటూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాలాది రామారావును డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు చింతకాని ఇంచార్జి ఎంఈఓ గా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో సాలాది రామారావు వైరా మండల విద్యాశాఖ అధికారిగా పనిచేశారు. గతంలో విద్యార్థుల సామర్థ్యాలను, ప్రగతిని సాధించడంలో విశేష కృషి చేశారు. అనంతరం ప్రొద్దుటూరు ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంఈఓ గా నియమించబడిన రామారావును మండల అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు అభినందించారు

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించటం శుభ పరిణామం అని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. కామేపల్లి మండలం జాస్తి పల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఎంతో సంతోషంగా వుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చుకుంటూ రాష్ట్ర ప్రజల కష్టాలు తెలుసుకొని మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నదని కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్. ఎంపీడీవో జి రవీందర్. ఎంపీ ఓ పి ప్రభాకర్ రెడ్డి. ఏవో బి తారా దేవి. సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం. మండల పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జి సుధీర్



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- రుమలాయపాలెం మండలంలోని కొత్తగా వచ్చిన తహసీల్దార్ జి సుధీర్ బుధవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు ఈయన గతంలో సత్తుపల్లి ఎలక్షన్ డీటీ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ గతంలో విధులు నిర్వహించిన తహసీల్దార్ పివి రామకృష్ణ ఉద్యోగ విరమణ చేసి వెళ్లారు. ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ జి సుధీర్ మాట్లాడుతు తిరుమలాయపాలెం మండలంలో నేను తహసీల్దారుగా ఉన్నంతకాలం రైతులకు, విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం వీఆర్ఓలు, వీఆర్ఏ రెవెన్యూ సిబ్బంది తో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం:

### -లింగరాంతండాలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి...



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం లబ్ధిదారులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. బుధవారం కూసుమంచి మండలంలోని లింగారం తండా గ్రామపంచాయతీలో ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పేదలకు సన్న బియ్యం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేని శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని అన్నారు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వడిత్య రామ్మూర్తి, చాట్ల పరుశురాం, బానోతు నాగేశ్వరరావు, స్థానిక డీలర్ బానోతు వీరబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు వేణు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు రవి నాయక్, వద్యా బాలాజీ నాయక్, లచ్చు నాయక్, శేఖర్ రెడ్డి, సీతారాములు, మంత్రు, శంకర్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు. గుర్వాయిగూడెంలో...మండలంలోని గుర్వాయిగూడెం గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు సన్నబియ్యం ను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యడవల్లి ముత్తయ్య , బానోతు సత్యం తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ చౌక దుకాణంలో ఉచిత సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన

### - ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



వైరాసూర్యమేజర్ న్యూస్ః-

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమకంగా చేపట్టిన సంక్షమ పథకాలలో ఇదొక పథకం అదే ప్రతి పేదవారు ఆకలితో అలమటించకుండా ఉండాలని పౌష్టికాహారం అందాలని సదుద్దేశంతో సన్నబియ్యాన్ని అందించాలని అందిస్తుంది బుధవారము వైరా మండలం వల్లపురం గ్రామంలో శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ చేతులమీదుగా ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు గతంలోని ఇప్పుడు కూడా అందిస్తూ ఉన్నది కానీ ఈ పదివేల లో బిజెపి ప్రభుత్వం నిరంకుశ పాలనకు దారితీసి ఈ దేశాన్ని దివాలాస్థితికి తీసుకొచ్చిందని ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం జరగకుండా వాళ్లతో పాటు ఉన్న కొంతమంది వ్యాపారవేత్తల కొరకు పనిచేస్తుందని ఈ సందర్భంగా గ్రామ గ్రామాన బిజెపి నిరంకుశ పాలనను వివరిస్తూ రాజ్యాంగంపై ఏ విధమైన విధ్వంసకాండ జరుగుతుందో ప్రజలకు వివరించాలని దాంట్లో భాగంగానే జై బాపు జై భీమ్ జై సం వేదాన్ కార్యక్రమాన్ని తీసుకొని దేశవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని జాతీయ జెండాను చేత పట్టుకొని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ద్వారా ఈ కార్యక్రమాన్ని ముందుకు సాగిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమం జాతీయ జెండాతో యాత్ర కొనసాగుతున్న తెలియజేశారు... ఈ కార్యక్రమంలో వల్లపురం గ్రామం కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల సత్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బొర్రా రాజశేఖర్, మొక్క శేఖర్ గౌడ్, కట్ల రంగారావు, పాలేటి నరసింహారావు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, పొట్టపల్లి శ్రీను, మచ్చ బుజ్జి, శ్రీరామనేని తిరుపతిరావు, యెన్నం కోటి రెడ్డి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, ధర్నా రాజశేఖర్, కట్ల సంతోష్, శీలం నాగిరెడ్డి, ఇటుకల మురళి, మన్నెం సత్యానందం, ఆది ఆనందరావు, షేక్ సైదా, తడికమళ్ళ నాగేశ్వరాలు, నర్నానేని అశోక్, వల్లపురం గ్రామ నాయకులు తుమ్మల సీతమ్మ మాజీ ఎంపీటీసీ, ఆదర్శ రైతు తుమ్మల రాణా ప్రతాప్, వేమూరి పుల్లారావు, వేమూరి కళ్యాణి, బుర్రి ఇరాయిలు, వేపూరి వెంకట్ సాయి, వేల్పుల రామారావు, చింతమళ్ళ సుమన్, తుమ్మల సుధీర్, వేల్పుల మురళి, చింతనిప్పు మాధవరావు, వేల్పుల కిరణ్, గరిడేపల్లి కిషోర్, తోటకూర గోపి, షేక్ జాన్ పాషా గన్ను, ధరవత్ శంకర్ నాయక్ సత్తెనపల్లి నరసింహారావు, రత్నా రాజు, కట్ల సాయి, చార్లెస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లాంలో ఇలాంటి సంఘటనలకు తావు లేదు

### -గొల్లగూడెం ఈద్గా ముతవల్లి ఎం.డి. ఇలియాస్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై కొంతమంది నాయకులు చేసిన వ్యాఖ్యలు నిజమైన సెక్యులర్ విలువలకు వ్యతిరేకంగా ఉన్నాయని,ఇలాంటి వ్యాఖ్యలు దేశంలోని మత సామరస్యాన్ని దెబ్బతీయడం మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను కూడా అవహేళన చేసేలా ఉన్నాయనీ ,మత పరమైన వేడుకల్లో, ప్రతి మతానికి చెందిన వ్యక్తులు పాల్గొనడం సహజమేనని,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కూడా అదే భావనతో ఈద్గాలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియ జేశారనీ ప్రతి భారత పౌరుడికీ మతపరమైన వేడుకల్లో పాల్గొనే హక్కు ఉంది అని,ఎవరు ఎక్కడ ఉన్నా, మతపరమైన వేడుకల్లో భాగస్వామ్యం కావడం వారి వ్యక్తిగత హక్కు ఇస్లాం మతం కూడా ఇదే చెపుతుందని గొల్ల గూడెం ఈద్గా ముతవల్లి ఎం. డి. ఇలియాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎవరు ప్రార్థన స్థలాల్లోకి వచ్చినా వారిని గౌరవించి ఆహ్వానించాలనే చెపుతుందనీ పువ్వాడ అజయ్ కుమార్ ఈద్గాలో పాల్గొనడం, ముస్లిం సోదరులతో ఐక్యతను చాటడం ప్రజాస్వామ్య ప్రేరణకు నిదర్శనమన్నారు. దీపావళి, క్రిస్మస్ వంటి పండుగలు ఏ మతానికి చెందినవైనా, సమాజంలోని ప్రతి వర్గం వాటిని జరుపుకుంటుందనీ, ఒకరికొకరు కరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియ చేసుకుంటారన్నారు.కానీ దురదృష్టవశాత్తు పవిత్ర రంజాన్ రోజున కొందరు వ్యక్తులు, మాజీ మంత్రి అజయ్ కుమార్ పట్ల చేసిన వ్యాఖ్యలను, గొల్లగూడ ఈద్గా ముతవల్లి మొహమ్మద్ ఇలియాస్ తీవ్రంగా ఖండించారు.

# దేశ చరిత్రలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకంగా నిలిచిపోతుంది

## -డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్.



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

రేషన్ షాపులో సన్న బియ్యం ను ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొమ్మినేపల్లి 1 రేషన్ షాప్ లో బుధవారం నాడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు పథకాలను విజయవంతంగా నిర్వహిస్తూ, మేనిఫెస్టోలో లేని రాజీవ్ యువ వికాస పథకం, సన్న బియ్యం పంపిణీ పథకాలను ప్రారంభించటం జరిగిందని, అంతేకాకుండా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3.86 కోట్ల మందికి సన్న బియ్యం మంజూరు చేయడం దేశ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ సన్న బియ్యం పథకము వలన బ్లాక్ మార్కెట్లో సైతం బియ్యం రేటు తగ్గిపోయిందని, ప్రభుత్వం ఇచ్చే ఈ సన్న బియ్యం లో పోషక విలువలు పుష్కలంగా ఉన్నాయని, దీనివలన రక్తహీనత సమస్య, క్యాల్షియం లోపం,తో ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుందని, చిన్నపిల్లలకు కూడా పౌష్టికాహారం లాగా ఉపయోగపడుతు ందని, ఉచితంగా ఇచ్చే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు కస్తూరిబాయి, మాజీ ఉపసర్పంచ్ ధరావతు లాలు, రేషన్ షాప్ డీలర్ల జిల్లా కార్యదర్శి బానోతు నరసింహ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ మేకపోతుల మహేష్, మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎస్ కే రబ్బానీ పాషా శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య బండి ఉపేందర్ వల్లం కొండ రాములు, చిర్రా అచ్చయ్య భానోత్ రామచంద్రు, పిట్టల ఉపేందర్, బొమ్మగాని నాగేంద్రబాబు, గుండ్ల వెంకన్న మంద రవి మరియు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆర్థిక స్వావలంబన కలిగి ఉంటే వ్యాపారాభివృద్ధి సాధిస్తారు...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-వేసవి కాలానుగుణంగా పరిస్థితులను బట్టి వ్యాపారాలను విస్తరించుకోవాలి..,-అందించిన తోడ్పాటు అవకాశాలను ఉపయోగించుకొని పదిమందికి ఉపాధి ఇవ్వాలి**
**-అప్పటి నుండి ఇప్పటి వరకు నాణ్యత, టీ రుచిలో ఏలాంటి లోటులేదు చెల్లెమ్మ అంటూ కితాబుచ్చిన జిల్లా కలెక్టర్**






**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

ప్రజలలో నమ్మకం కలిగిస్తూ నాణ్యతను పెంచుతూ వ్యాపారాలను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా సమీకృత కార్యాలయం బస్ స్టాప్ సెంటర్ లోని ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ స్టాల్ నిర్వహకురాలని కలెక్టర్ పలకరించారు. రోజు కలెక్టరేట్ కు వస్తూ, పోతూ చూస్తున్నాను జనం ఉంటూన్నారు. వ్యాపారం మంచిగా నడుస్తుందా, వేసవి కాలం దృష్ట్యా వ్యాపార అభివృద్ధిలో భాగంగా బటర్ మిల్క్, లెమన్ వాటర్, మిల్క్ షేక్, ఫాలుదా, పండ్ల రసాలు వంటివి విక్రయించేందుకు గల అవకాశాలు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పాల ఉత్పత్తులతో నాణ్యమైన లస్సీ తయారు చేసి అమ్మితే అధిక లాభాలు వస్తాయని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సలహా ఇచ్చారు. నూతనంగా వివిధ రకాల చల్లని ఐస్ క్రీమ్ లు, కూల్ డ్రింక్స్ ఏర్పాటు చేశారు సంతోషం అని, ప్రజలకు నాణ్యమైన పదార్థాలు విక్రయిస్తూ మంచి లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్లాస్టిక్ వస్తువులను నిర్మూలిస్తూ ప్రస్తుత ఉన్న కాలాన్ని అనుగుణంగా ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యతను కొనసాగిస్తూ, నమ్మకాన్ని పెంచుకోవాలని సూచించారు. ఉపాధి పొందడమే కాక ఆర్థిక బలంతో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.టీ స్టాల్ నిర్వహకురాలి కోరిక మేరకు కలెక్టర్ టీ సేవించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు చాయ్ ని ఆదే నాణ్యతను, రుచి కొనసాగిస్తున్నందుకు ప్రశంసితూ అద్భుతమైన రుచితో టీ బాగుంది చెల్లెమ్మ అంటూ కలెక్టర్ కితాబు ఇవ్వారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్ ను మరిన్ని ఖమ్మంలో నెలకొల్పి మహిళలను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి యూనిట్లను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను అంచనా వేస్తున్నామని అన్నారు.మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్యాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యం

**-టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ స్ఫందన**
**-మంచి ఆలోచనని టీడబ్ల్యూజేఎఫ్ కు కలెక్టర్ అభినందనలు**
**-అదనపు కలెక్టర్ శ్రీజాకు జాబితా ఇవ్వాల్సిందిగా సూచన**





**ఖమ్మంబీ సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 2 2025:**

రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఐడీవోసీలో బుధవారం అందజేసిన వినతిపత్రంపై కలెక్టర్ స్పందించారు. మంచి సూచన చేశారంటూ టీడబ్ల్యూజేఎఫ్ నేతలను అభినందించారు. అప్లికేషన్ చేసుకుని జాబితాను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజాకు ఇస్తే ఆమె వాటిని పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటారన్నారు. నిరుద్యోగులకు ఉద్దేశించిన పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వటం సముచితమన్నారు. జర్నలిస్టులు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సూచన మేరకు అల్పాదాయ వర్గాలకు చెందిన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. జర్నలిస్టులు దరఖాస్తు చేసుకొని, అప్లికేషన్ నంబర్ టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు సమర్పిస్తే వారు ఆ వివరాలను అదనపు కలెక్టర్ కు అందజేని ్తారన్నారు. రాజీవ్ యువ వికాసంలో ఎక్కువ మంది జర్నలిస్టులకు లబ్ధి చేకూర్చేలా చూస్తామన్నారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్, ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరాకుల గోపీ, ఆవుల శ్రీనివాస్, వేగినాటి మాధవ్, షేక్ జానీపాష, మధుశ్రీ, దేవేందర్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అర్షద్, గణేశ్, ఫయాజ్, జాకీర్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# 43 డివిజన్లో సన్న బియ్యం పంపిణీ



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

స్థానిక 43 డివిజన్లో రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా పాలనలో భాగంగా పేద ప్రజలందరికీ సన్న బియ్యం ఇవ్వాలనె ఉద్దేశంతో ఏప్రిల్ 1 నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది, ఈ పథకాన్ని బుధవారం 43వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్. కాంపాటి వెంకన్న ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఎండి గౌస్, విశ్రాంత ఎంఈఓ వీరభద్రం నాయక్, ఇటికాల లత, జాను, చైతన్య, పూర్ణ, బాలు, శమీ పాల్గొన్నారు.

# మీనవోలు పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహావిష్కరణ



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మీనవోలు లో బుధవారం పాఠశాల పూర్వ విద్యార్థి అమర జనార్ధన్ రావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్యామ్ ఆర్థిక సహాయంతో పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు హాజరై ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు.. ఇన్చార్జి ఎంఈఓ మురళి మోహన్ రావు విగ్రహానికి పూలదండ వేశారు. దాతల సహాయం ఉంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు. కార్యక్రమంలో అమర జగన్మోహన్ రావు, ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, శీలం నాగభూషణ్ రెడ్డి, ముత్తయ్య, లుక్యాయా తదితరులు పాల్గొన్నారు.

# వెనకబడ్డ వారిని ముందు వరసకు తీసుకరావాలి

**-క్షేత్ర స్థాయిలో విద్యార్థుల ప్రగతి ని పరిశీలించిన**
**-ప్రాథమిక విద్యా శాఖ అడిషనల్ డైరెక్టర్ విజయలక్ష్మిబాయి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధి లోని సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల ను ప్రాథమిక విద్యా శాఖ అడిషనల్ డైరెక్టర్ విజయలక్ష్మిబాయి బుధవారం సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న ఏ.ఐ. విద్య తీరు ను స్వయంగా పరిశీలించారు.విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రగతి ని ప్రశంసించారు.విద్యార్థుల చేత దగ్గర ఉండి ఏ.ఐ. విద్య కు సంబంధించిన పాఠ్యాంశాలను అడిగి సమాధానాలను తెలుసుకున్నారు.ఏఐ విద్య తీరు పై సంతృప్తి ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...చదువులో వెనకబడ్డ విద్యార్థులలో ఈ విద్య ద్వారా ముందుకు వరకు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ఎఫ్ ఎల్ ఎన్ చదవడం రాయడం ధారాళంగా వచ్చేలా ఉపాధ్యాయులు చూడాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని 10వ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. రామదాసు ధ్యాన మందిరమును సందర్శించి... ప్రత్యేక పూజలు నిర్వహించారు. బౌద్ధ క్షేత్రం సందర్శించారు. చరిత్ర యొక్క విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు సింగారెడ్డి పాలెం ప్రధానోపాధ్యాయులు హరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి భవిష్యత్తు కోసమే జై బాపు జై భీమ్ జై సంవిదాన్





## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల ఇంచార్జ్ వీరాపురం రామలక్ష్మణ్ రావు

## తెల్ల రేషన్ కార్డు దారులకు రేషన్ షాప్ ద్వారా సన్న బియ్యం పంపిణీ

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల ఇంచార్జ్ వీరాపురం రామలక్ష్మణ్ రావు, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించి మహాత్మా గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వీరాపురం రామలక్ష్మణ్ రావు, మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ లను బిజెపి, ఆర్ఎస్ఎస్, అవమాన పరుస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశంతో సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర చేయాలని ఏఐసిసి నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే గ్రామ గ్రామాన ఈ పాదయాత్ర చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలోను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం పలు గ్రామ పంచాయతీల్లో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇటీవల పాలు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి సీఎం సహాయ నిధి చెక్కులను కూడా బాధితులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు కేశబోయిన నరసింహ రావు, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారం గోవింద రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు,అంకిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, సేవాదళ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, సారేపల్లి శేఖర్, నల్లమోతు రమణ, పొన్నెబోయిన బిక్షమయ్య, తుమ్మలపల్లి సురేష్, సంకా శంకర్, బడుగు శంకర్, దారావత్ రామారావు, కిసరి కిరణ్ కుమార్ రెడ్డి, ఎండి రసూల్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బడుగు వెంకటేష్ (చిన్ని) తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భావన నిర్మాణ కార్మికులకు ఆర్థిక సాయం ఏఐటియుసి యూనియన్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలో భవన నిర్మాణ కార్మికుల ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. జూలూరుపాడు మండలంలోని పలు గ్రామాల భవన నిర్మాణ కార్మికులు ఇటీవల పలు ప్రమాదాలకు గురై విశ్రాంతి తీసుకుంటున్నారు.పుట్టకోట గ్రామానికి చెందిన కోర్స కృష్ణ,వెంగ న్నపాలెం గ్రామానికి చెందిన మోటపోతుల కృష్ణ, బోర చిరంజీవి లకు యూనియన్ నాయకులు,సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సిలివేరి నరసింహారావు మాట్లాడుతూ కార్మికులకు ఏఐటీయూసీ ఎల్లపుడు అండగా ఉంటుందని తెలిపారు.తమ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పోరాడతామన్నారు.ఈ కార్యక్రమంలొ యూనియన్ నాయకులు బల్గూరి నరసింహారావు,గుడిమెట్ల సీతయ్య,చింతపట్ల కృష్ణ,ఎస్కే కరిముల్ల,పూరేటి సత్యనారాయణ, వేముల నరసింహారావు, పోగుల వెంకటేష్, దర్శనాల వెంకటి,బట్టు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కాకా దన్సిక పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు...



**దమ్మపేట సూర్య ( మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో కాకా వారి ఇంటి జరిగిన కాకా దన్సిక మొదటి పుట్టినరోజు వేడుకలో జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆయన తనయుడు యువ నేత పైడి సాయికుమార్ పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు.

# సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై ప్రభుత్వ నిర్భంధం తగదు

## విద్యార్థులపై దాడిని ఖండించిన సిపిఎం



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు విద్యార్థులపై తెలంగాణ ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ జూలూరుపాడు మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసారు.సిపిఎం పార్టీ జూలూరుపాడు మండల కార్యదర్శి యాస నరేష్ మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీలో దాదాపు 400 ఎకరాల్లో ఉన్న అడవిని ప్రభుత్వం భూమిని వేలం వేసి బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు దారదత్తం చెయ్యాలని ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. యూనివర్సిటీ భూమిని కాపాడాలని శాంతియుతంగా నిరసనకు చేస్తున్నావిద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసి అక్రమ కేసులు పెట్టడం సరైంది కాదని ప్రభుత్వం తీరుపై ఆయన మండిపడ్డారు.విద్యార్థుల ఆందోళన తీవ్రతరం ఉద్యమంతో అటుడుగుతున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎస్సీయూ విద్యార్థులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ముఖ్యమంత్రి ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని నరేష్ ప్రశ్నించారు. అధికారం, పోలీసులతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం,లాఠీ ఛార్జ్ చేసినంత మాత్రాన యూనివర్సిటీ విద్యార్థుల ఉద్యమాన్ని ఆపలేరని, ప్రభుత్వ భూమిని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అన్ని ప్రజాసంఘలకు ఉందన్నారు.ఉద్యమం ఉధృతంగా మారకముందే రాష్ట్ర ప్రభుత్వం పునరాలొచించుకొని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూమిని కాపాడాలని తక్షణమే అక్కడ ఉద్యమం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి నిలిపివేస్తూ అక్రమ కేసులను ఎత్తివేయాలని నరేష్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వి చందర్ రావు, మండల నాయకులు గార్లపాటి వెంకట్,పెరుమళ్ళ వెంకటేశ్వర్లు, జెల్లిక రాధాకృష్ణ, ఆనగంటి సత్యనారాయణ,గడిదేశి కనకరత్నం,బోడ అబిమిత్ర, బొల్లు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలి

## సిపిఎం డిమాండ్




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని గొప్పలు చెప్పారని ఆచరణలో మాత్రం ఆరు గ్యారంటీలు అడ్రస్ లేకుండా పోయాయని అన్నారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని యూనివర్సిటీ భూములు వేలం వేయడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న,కుంజ రమేష్,పూనెం స్వామి, చంద్రశేఖర్, దొడ్డ సంపత్ కుమార్, బుగ్గ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్,జై సమ్ విధాన్ సభ విజయవంతం

## పాదయాత్రలో చిరునవ్వులు చిందిస్తున్న కోరం, మువ్వ.



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** పార్లమెంటులో బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా పార్టీ అగ్రసేని నాయకత్వం మల్లికార్జున కర్గా,రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు ఇల్లందు కొత్త బస్టాండ్ లో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై బాపు, జై భీమ్,జై సమ్ విధాన్ సభ విజయవంతమైంది. రాష్ట్ర ఐడిసి చైర్మన్ మొవ్వ విజయబాబుతో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేపట్టిన పాదయాత్రలో సభ సక్సెస్ అయినందుకు చిరునవ్వులు చిందిస్తూ పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మాజీ పిసిసి సభ్యులు కూరగాయల వ్యాపారి షేక్ జానీ, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి సైదులు, పింగళి నరేష్ నాయుడు, మడుగు సాంబమూర్తి,బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్ మండల రాము, భార్గవ్, ఇల్లందు నియోజకవర్గ పంచాయతీ పరిషత్ చైర్మన్ మహమ్మద్ ఇబ్రహీం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, బాలాజీ నగర్ మాజీ సర్పంచ్ పాయం స్వాతి, ముకుందాపురం మాజీ సర్పంచ్ చెంచమ్మ,చిల్లా విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటలో తాటిగూడెం



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** చెరువు చిన్నది.. ఆ పై వేసవి.. ఎండ తీవ్రతకు నీరంతా అడుగం టింది.ఇంకేముంది. తాటిగూ డెం గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో చేపలు వేట ప్రారంభమైంది. మండల పరిధిలోని కరకగూడెం, వెం కటాపురం, చిరుమల్ల,బట్టుపల్లి, కలవల నాగారం, వీరాపురం, మోతే, బర్లగూడెం, పద్మపురం, అనంతరం, చొప్పాలాతో పాటు పలు గ్రామాల నుండి వేట కు వచ్చారు. అందులోని చేపలు పట్టడానికి. అంతా వలలు ఊతలు పట్టుకొని ఒక్కసారిగా ఆ చెరువుపై పడి జలపుష్పాల వేట సాగించారు. కరక గూడెం మండలం, తాటిగూడెం ఊర చెరువులో మంగళవారం సామూహిక చేపలవేట సాగిం చారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలంతా ఒకేసారి చేపలు పట్టేందుకు రావడంతో అక్కడ మత్స్యజాతరను తలపించింది.

# ప్రభుత్వ ఆసుపత్రి ముందు అత్యవసర ద్వారము తిరిగి ఏర్పాటు చేయాలి



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందుగల అత్యవసర గేటును తొలగించి అర్ధరాత్రి గోడను నిర్మించారు. దీనివలన ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషెంట్లు, డయాలసిస్ పేషెంట్లు ,వృద్ధులు ,వికలాంగులు ,మహిళలు ,తక్షణ వైద్య సహాయం పొందడానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతూ లోపలికి బయటికి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. 24 గంటలు తరచి ఉంచబడే అత్యవసర ద్వారమును తొలగించి గోడ నిర్మించడం దేశ వైద్య చరిత్రలో ఎక్కడా లేదని ప్రతి ఒక్కరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇట్టి విషయంపై పలువురు స్థానికులు ప్రభుత్వ వైద్యాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో..... 1969 తెలంగాణ ఉద్యమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రావణ బోయిన నరసయ్య ముదిరాజ్ జిల్లా కలెక్టర్ గారిని స్వయంగా కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది .కావున కలెక్టర్ గారు వెంటనే స్పందించి గోడను తొలగించి తక్షణమే అత్యవసర గేటుని ఏర్పాటు చేయాలని రోగులు,ప్రజలందరి తరపున శ్రావణ బోయిన నరసయ్య ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బైరగోని కనకయ్య, డి సత్యనారాయణ ,భవాని ,ప్రకాష్ ,తాటి శోభారాణి తదితరులు పాల్గొన్నారు

# బియ్యం పక్కదోవ పట్టకుండా డీలర్లే చూడాలి - ఎమ్మెల్యే



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్):** సన్న బియ్యం పక్కదోవ పట్టకుండా డీలర్లే చూడాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామ మంలో బుధవారం సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. రేషన్ కార్డు ఉన్నవారంతా సన్న బియ్యం అమ్ముకోవద్దని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవిన్యూ సిబ్బంది కూడా నిరంతరం పర్యవేక్షిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా, తహసీల్దార్ నాగ భవాని, జీసీసీ మేనేజర్ నర్సింహారావు, ఎంపీడీఓ రవీంద్ర రావు, ఎంపీవో గణేష్ గాంధీ, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఊకె శేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈది గణేష్, మంగీలాల్ తదితర నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నూతన సిఎంఓను సన్మానించిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి మెయిన్ హాస్పిటల్, కార్పొరేట్ లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ తరపున ఏ బికేఎంఎస్ జాతీయ కార్యదర్శి, జెబిసిసిఐ,పి. మాధవ నాయక్, ఆధ్వర్యంలో నూతనంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన డాక్టర్ ఆర్ . కిరణ్ రాజ్ కుమార్‌ని వారి ఛాంబర్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పి.మాధవ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ కిరణ్ కుమార్ కార్మిక పక్షపాతి అని, డాక్టర్‌గా సుదీర్ఘంగా అడ్మినిస్ట్రేటర్ గా సింగరేణిలో కార్మికులకు సేవ చేస్తున్నారన్నారు. సింగరేణిలో అన్ని హాస్పిటలలో మెరుగైన వైద్యం సౌకర్యము, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు నాణ్యమైన మందులు కార్మికులకు అందుబాటులో తీసుకురావాలని ఆకాంక్షిస్తూ బి యం యస్ యూనియన్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.డాక్టర్ కిరణ్ కుమార్ ముమ్ముందు మరిన్ని సేవలు అందించుటకు పరస్పర సహకారంతో అందరం కలిసి వైద్య సేవలు కల్పించుటకు పని చేద్దామని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టిఎస్ పవన్ కుమార్, కేంద్ర ఉపాధ్యక్షులు బి.రాంసింగ్, కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవి.కృష్ణా రెడ్డి, కార్యదర్శి ఊట్ల గణేష్, నాయకులు ఏ .వెంకటేశ్వర్లు, ఏ.ఠాకూర్, మోహన్ లాల్, శ్రావణ్ కుమార్, వీరభద్రం, ఐ .నాగేశ్వర రావు, అజయ్, లక్ష్మణమూర్తి, అల్లి ప్రకాష్ రావు, హకీం, లావణ్య, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన కేజీఎం ఏరియా

### జీఎంకు శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్‌టీయుసి బృందం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణిలో 2024–2925 ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా ఐఎన్ టీ యుసివైస్ ప్రెసిడెంట్ రజాక్ నాయకత్వంలో ఐఎన్‌టీయుసి నాయకులు జి ఎం షాలేం రాజును కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిఎంషాలేం రాజు మాట్లాడుతూ సింగరేణిలో కొత్తగూడెం ఏరియా ప్రొడక్షన్లో ముందు వరసలో రావడానికి సహకరించిన కేజీఎం ఏరియా ఐ ఎన్ టీ యు సి నాయకులకు, సహకరించిన ఉద్యోగులకు, అధికారులకు, సూపర్ వైజర్లకు, ధన్యవాదములు తెలిపారు. అదేవిదంగా రజాక్ మాట్లాడుతూ జీఎం షాలేం రాజు నాయకత్వంలో ఉద్యోగులు, అధికారులు, సూపర్ వైజర్లు, కాంట్రాక్టు కార్మికులు అందరు సమిష్టిగా కృషి చేసి ప్రొడక్షన్‌ను సాధించడం జరిగినది. ప్రొడక్షన్ సాధించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలపడం జరిగినది. అదేవిదంగా కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు ఐఎన్‌టీయుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు, అధికారులకు, సూపర్ వైజర్ లకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎండీ రజాక్ వైస్ ప్రెసిడెంట్, జీడుల రాజేశ్వర్ రావు, భీముడు, ఎస్ కే.గౌస్, పోశం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, విప్లవ రెడ్డి, కల్వల శ్రీనివాస్,చిలక రాజయ్య, గోపు కుమార్, సంగా రావు, మోహన్ రెడ్డి, నటరాజ్, కే . కుమార్, లెనిన్ బాబు, శ్రీనివాస్, అమర్నాద్, శేఖర్, వల్లాల సంబమూర్తి, సిల్ వెరీ. రామస్వామి, సమ్మయ్య, క్రిష్ణ, ఎర్రబెల్లి ఈశ్వర్, నాగేశ్వరావు, జాడిప్రసాద్, భరత్, కరుణాకర్, శివ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిఎంఓను సన్మానించిన ఐఎన్టీయూసీ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ మెయిన్ హాస్పిటల్‌లో నూతనంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్(సీ.ఎంఓ)గా నియమితులైన డాక్టర్: ఆర్.కిరణ్ రాజ్ కుమార్‌ను ఐఎన్టీయూసీ నాయకులు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛలందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వైద్యానికి ప్రాముఖ్యత ఎంతో ఇవ్వాలని, వైద్యానికి ప్రాముఖ్యత ఇస్తూ ముందుకు తీసుకువెళ్లే బాధ్యత యూనియన్ కు, యాజమాన్యానికి ఉందని తెలియజేసారు. ఐ ఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టియుసి యూనియన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియా నాయకులు, జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్,చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ సెక్రటరీ సెంట్రల్ మెంబర్స్, జీడుల రాజేశ్వరరావు, విప్లవ కుమార్, ఎం కొమురయ్య సెంట్రల్ సెక్రెటరీ అభిషేక్, బ్రాంచ్ సెక్రెటరీ లలిత లక్ష్మి, మహేష్ కుమార్, సునీల్ కుమార్, సెంట్రల్ కమిటీ మెంబర్స్ కలవల శ్రీనివాస్, పోశం శ్రీనివాస్,పరమేష్ యాదవ్, సీతారామరాజు, స్వప్న రెడ్డి, హేమా రెడ్డి, ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా, సోమశేఖర్, సురేంద్రబాబు, జె శ్రీనివాస్,గోవర్ధన్,ఎండి రహీం,వసంత్ జానీ, కాగితం కృష్ణ,నాగరాజు, కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# రామ భక్తులకు ఉచిత వైద్య శిబిరం





**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు పాదయాత్రగా వెళ్తున్న రామభక్తులకు అశ్వారావుపేట మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక భద్రాచలం రోడ్డులోని ఊట్లపల్లి వద్ద గల ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద పాదయాత్రగా వెళ్తున్న దాదాపు 4వేల మంది భక్తులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వరరావు, లక్ష్మణరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఉమామహేశ్వరరావును సభ్యులు ఘనంగా సన్మానించారు.

**భక్తులకు అన్నదానం:**

భద్రాచలంకు కాలినడక వెళ్తున్న భక్తులకు స్థానిక ఊట్లపల్లి రోడ్‌లోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద రామదండు సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాదిమందిగా వెళ్తున్న భక్తులకు సేవా సమితి సభ్యులు భోజన వసతి ఏర్పాటు చేసి ప్రతీ ఒక్కరికి భోజనం చేసి వెళ్ళమన్నారు. అదే విధంగా వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘంల ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్‌లు, బిస్కెట్ ప్యాకెట్‌లు పంపిణీ చేశారు. వందలాదిగా తరలివెళ్తున్న రామ భక్తులతో రహదారి రామనామ స్మరణతో మారుమ్రోగింది.

# విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం అమానుషం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతమవ్వకుండా కాపాడుకుందామని, బడా కార్పొరేట్ శక్తులకు భూముల వేలం వెయ్యడాన్ని విరమించుకోవాలని, విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ టేకులపల్లి మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ పూలే మార్క్స్ కాన్సిరాం ఆశయాల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మెంతెన ప్రభాకర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి యెట్టి ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో" మా భూములు మాకే సొంతమని నినదిస్తు" తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్యాక్రంతంవుతుంటే వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యమాలు చేస్తుంటే పోలీసులతో వారిపై లాఠీలతో దాడి చేస్తూ, అక్రమ అరెస్ట్ లు చేసి, భయపెట్టిస్తూ ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికైనా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు పరిరక్షించాలని చేయాలని డిమాండ్ చేస్తున్నారూ. లేని పక్షంలో తెలంగాణ ఉద్యమ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసమై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన ఉద్యమాలకు పిలిపిస్తామని ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరిస్తున్నాం. ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని అరెస్టు చేసిన విద్యార్థినీ, విద్యార్థులను విడుదల చేయాలని, వారిపై అక్రమంగా కేసులు బనాయించిన కేసులను వెనక్కి తీసుకోవాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసమై గ్రామస్థాయి నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వరకు ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా సహాయ కార్యదర్శి మెంతెన కొండలరావు తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు బాణోత్ లాక్పతి అంబేద్కర్ పూలే యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేకల సతీష్, పుంజా రాఘవులు, కీసరి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మనపల్లిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని బొమ్మనపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు. బొమ్మనపల్లి గ్రామంలో గల గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం వద్ద గల శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర ధర్మయ్యగౌడ్, కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల ఫౌండర్ గొల్లపూడి ప్రకాష్ రావు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో సమాజ సేవలో ముందుండే త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల ఆధ్వర్యంలోనానమ్మ చారిటబుల్ ట్రస్ట్ స్వర్గీయ గొల్లపూడి వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం గొల్లపూడి ప్రకాష్ రావు బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు లక్ష్మీదేవిపల్లి ఏరియాలో డైమండ్ సిమెంట్ షాప్ ప్రక్కన బుధవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ , రాజ్యలక్ష్మి మోటార్స్ నూతక్కి సురేష్, కాట్రగడ్డ మురళి, ఆత్మ కమిటి డైరెక్టర్ శేషాద్రి వినోద్, వీరపనేని రామకృష్ణ, ఎలినేని శ్రీకాంత్, హనుమంతరావు, సూరపునేని వెంకటకృష్ణారావు, స్కూల్ ప్రిన్సిపల్ సురేష్, శ్రీనివాసు సింగ్, మాజీ సర్పంచులు తాటి పద్మ భూక్య పద్మ తాడురి రజాక్ వశ్యానాయక్, మాజీ ఎంపిటిసిలు పూణెం శ్రీను తేజవత్ భద్రమ్మ, మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, నక్క మధు, సుధాకర్, సురేష్, సిమెంట్ షాప్ డైమండ్ రావు, తాళ్లపల్లి రాజు గౌడ్, డాక్టర్ ఆనంద్, సృజిత్ రాజు, సన్నాయిల వెంకటేష్, సుధాకర్ (టెంట్ హౌస్), ఎలక్ట్రిషన్ నరసింహారావు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మితే పోరాటాలు తప్పవు : నోముల భానుచందర్



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** హైదరాబాదులోని విద్యార్థులకు ప్రయోగశాలైన సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై విద్యార్థుల పోరాటం తప్పదని ప్రగతిశీల యువజన సంఘం పీ వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాదు నడిబోడ్డులో ఉన్న సెంటర్ యూనివర్సిటీలో 5000 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు. వీళ్ళు రాబోయే తరానికి కాబోయే భావి భారత పౌరులుగా ఎదగడం కోసం ఒక ప్రయోగశాలుగా నడుస్తున్న విద్యాలయం మరి అలాంటి విద్యాలయానికి ఆనాడు 2500 ఎకరాలు కేటాయిస్తే ఒక్కొక్క ప్రభుత్వం కొంత అమ్ముకుంటూ వస్తూ చివరికి 1800 ఎకరాలు మిగిలింది. ఈ 1800 ఎకరాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు గెలిచామని గొప్పలు చెప్పుకుంటూ ఇది విద్యార్థుల విజయం అంటూ విర్రవీగిన రేవంత్ రెడ్డి తెల్లారే భూములను కార్పొరేట్ శక్తులకు అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటని వారు అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చెట్లను నరికితే కేసులు పెడుతున్న ప్రభుత్వాలు పదివేలకు పైగా చెట్లు నరుకుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఎందుకు కేసు నమోదు చేయదో కోర్టులు చెప్పాలని వారు ప్రశ్నించారు. విద్యార్థుల ప్రయోగశాలైనటువంటి సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు మేధోసంపత్తి కలిగినటువంటి యూనివర్సిటీగా పేరు ఉన్నది అలాంటి యూనివర్సిటీని విద్యార్థుల మేధస్సును చంచి వేయడం కోసం వారికున్నటువంటి ప్రకృతి వనం లాంటి చెట్లను భూములని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పడం తీవ్రం అభ్యంతరమని వారన్నారు భూముల అమ్మకాలను వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టి విద్యార్థినిలను జైల్లో పెట్టడం లాఠీచార్జి చేయడం దుర్మార్గమని వారు అన్నారు ఉద్యమాలకు నిలయమైన యూనివర్సిటీలు ఆ భూముల కోసం పోరాటం వారి చైతన్యానికి స్పష్టంగా అర్థం పడుతుందని వారు అన్నారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడుతామని ప్రమాణాలు చేసిన పాలకులు ప్రభుత్వాలు న్యాయమూర్తులు విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యాలయాల భూములను అమ్ముతుంటే ఎందుకు నోరు మెదపడం లేదని వారు అన్నారు. తక్షణమే సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాని నిలిపివేయాలని లేకపోతే ఉద్యమాలు ఆగవని ఆయన అన్నారు అక్రమంగా విద్యార్థులపై కేసులు నమోదు చేసిన ప్రభుత్వాలు కేసుల్ని వెనక్కి తీసుకోవాలని తిరిగి ఆ భూమిని విద్యాలయాలకు అప్పచెప్పాలని ఆ భూములను విద్యాలయాల పేరుమీద రిజిస్ట్రేషన్ చేయాలని వారు కోరారు. రేపు జరిగే సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వర్ధంతతి వేడుకలు



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి కార్యక్రమాన్నిఅదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ ఐ.డి.ఒ.సి.లో బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ చిత్రపటమునకు పూల మాలను వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జీవిత చరిత్ర పిల్లల, భావితరాల వారికి తెలియజేయాలని, కులవృత్తిని ప్రోత్సహకరంగా సాగే సూచనలు చేయడం జరిగినది. ప్రభుత్వం అందించే ఫలాలను గ్రామ స్థాయి వరకు సమాచారం అందించాలని తెలియజేసారు. ఈ కార్యాక్రమంలో పౌరిక కారాంచంద్, ఆబ్కారి శాఖ, ఎం.బస్యా, ఆబ్కారి శాఖ ఎస్.ఐ. బండి రాజుగౌడ్, కమ్మగాని శంకర్ గౌడ్, దురిశెట్టి నాగేశ్వర రావు, దొంతిసర్ప హరినాథ్ బాబు, ఎం. రాంబాబు, పాసిని వెంకన్నగౌడ్, బి. రవి గౌడ్, ఇజ్జగాని రవి గౌడ్, కొదుమురి సత్యనారాయణ, బొర్రా జయమ్మ, ఇ. ఇందిర, కన్వీనర్,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ వీరత్వానికి, పరక్రమానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు నందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి కార్యక్రమాన్ని చరిత్ర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య పాపన్న గౌడ్ తొలుత చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకవైపు కుతుబ్షాహీల ,మరోవైపు ఔరంగజేబు ఆధిపత్యాన్ని ఎదిరించి ఖిలాషాపూర్ కేంద్రంగా తన సమీప ప్రాంతాలలో ఉన్న బహుజనులందరినీ ఏకం చేసి కొనసాగించిన పోరాటపటిమ గోల్కొండ కోటను ఏడు నెలలపాటు పరిపాలించడమే కాకుండా భువనగిరి, ఓరుగల్లును ఆక్రమించి పరిపాలన చేసి చివరికి ముస్లిం సైన్యాలకు చిక్కిబందీగా ఉండటం ఇష్టం లేక తనకు తాను ఆత్మహత్య చేసుకున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరక్రమానికి ప్రతీక అని పాపన్న పోరాట నేపథ్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ జి శేఖర్, వైస్ ప్రిన్సిపల్ టి ప్రభాకర్ రావు ,డాక్టర్ బి శ్రీదేవి, పి కృష్ణవేణి, డాక్టర్ బి నాగేశ్వరరావు, డాక్టర్ యం వెంకటేశ్వరరావు ,డాక్టర్ రాకేష్ శ్రీరామ, టి రాజు, బి సరిత టీ సురేందర్, ఎస్ ఈశ్వర్ ,డాక్టర్ ఎమ్ రాజు డి వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్, పి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


# కొత్తగూడెం టౌన్ కన్వీనర్‌గా మహమ్మద్ గౌస్



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఏసిసి, టిపిసిసి నిర్దేశించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమా మండల కోఆర్డినేటర్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య నియమింపజేశారు. అందులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం లోని కొత్తగూడెం టౌన్ కన్వీనర్ గా మొహమ్మద్ గౌస్ నియమించడం జరిగింది. తనపై ఉన్న నమ్మకంతో తనకు ఇచ్చినటువంటి బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తనికి బాధ్యతలు అప్పజెప్పిన టువంటి డిసిసి అధ్యక్షులు, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య కి కొత్తగూడెం టీపీసీసీ సభ్యులు జేబీ శౌరి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ప్రిన్సిపాల్ డాక్టర్ కె వనజ




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) -** బంగారు భవిష్యత్తు ఉన్న యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె వనజ అన్నారు. శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ పోస్టర్ ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె వనజ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంధర్భంగా మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యతని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడి యువకులు జీవితాలను నాశనం చేసుకోవద్దని, స్నేహితులు, తెల్సిన వారు ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటుపడితే వెంటనే దూరంగా ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ప్రధానంగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడటం కోసం కృషి చేయాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలు, ఇతర ప్రాంతాలలో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారకుడదని హిత బోధ చేశారు. కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు యాంటీ డ్రగ్స్ మీద అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణచందర్రావు, కోఆర్డినేటర్ డాక్టర్ బి వెంకన్న, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ విద్యా ప్రవీణ, డాక్టర్ సుస్మిత రజిని, అనురాధ, అంజనాదేవి, డాక్టర్ సునీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సిఎంఓను సన్మానించిన కాపు కృష్ణ, టిబిజికేఎస్ బృందం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ మెయిన్ హాస్పిటల్‌లో నూతనంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్(సీ.ఎం ఓ) గా నియమితులైన డాక్టర్: ఆర్.కిరణ్ రాజ్ కుమార్ ను టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, కార్పోరేట్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ బుధవారం కలిసి పుష్పగుచ్చలందించి సన్మానించారు. ఈ సందర్భంగా టిబిజికేఎస్ నాయకులు మాట్లాడుతూ ఎల్లవేళలా కార్మికుల పక్షం నిలిచి కార్మికులకు మెరుగైనటువంటి వైద్యాన్ని, ఉన్నత సేవాలని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం యేరియా వైస్ అధ్యక్షుడు గడప రాజయ్య ,ఇల్లందు వైస్ అధ్యక్షులు జాఫర్ ,కేంద్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ ,కార్పొరేట్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ శివకుమార్ , కిష్టారం బ్రాంచ్ కార్యదర్శి అశోక్, సెంట్రల్ కమిటీ సభ్యులు డివిఎన్ ప్రసాద్, కంచర్ల శ్రీనివాస్,ఎం డబ్ల్యు ఎస్ శాఖ కమిటీ సభ్యుడు రవి వర్మ ,ఎం డబ్ల్యు ఎస్ఫిట్ కార్యదర్శి జైపాల్ , 5షాఫ్ట్ ఫిట్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అశోక్,గౌతమ్,అమరేందర్, కిష్టారం ఫిట్ సెక్రెటరీ ఆంజనేయులు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ వద్ద బీసీ పోరు గర్జన

### పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతా రాములు




**సుజాత నగర్, సూర్య(మేజర్‌న్యూస్)-** బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్లో ఆమోదించాలని ఢిల్లీలోని జంతర్మంతర్ దగ్గర బీసీ సంఘాలు ధర్నా చేపట్టాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా తరపున ఈ ధర్నాలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లును పార్లమెంట్‌లోనూ ఆమోదించి అమలు చేయడంతో పాటు దేశవ్యాప్తంగా కులగణన, 33 శాతం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించాలని బీసీ సంఘాలు డిమాండ్ చేశారు.

# ప్రజా సేవ నుండి పరమాత్ముడి సేవలోకి






**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) :** ఆయన ఓ నాయకుడు, కార్మిక, కర్షక లోకానికి తన ముద్రను వేసుకొని ఎర్ర తివాచిలా రేపరేపాలడాడు. పదవిలో ఉన్న ప్రతిపక్షములో ఉన్న ఆయనకీ ఆయనే సాటి. ఉన్నత పదవులు చేపట్టి సమాజంలో తన ఉనికికి సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకొని, ప్రస్తుతం నిస్వార్థత కలిగి పరమాత్మ పావన నామాన్ని నిరంతరం జపిస్తూ దైవనికి సేవచేస్తున్న వ్యక్తి మాజీ డిసిసిబి డైరెక్టర్ చావల శ్రీనివాస రావు.తెలగ రామవరం గ్రామం లో నూతనం గా నిర్మించి న శ్రీ రామమందిరం లో శ్రీ సీత,రామ,లక్ష్మణ హనుమాన్ కి నిత్యం ఉదయం, సాయంత్రం పూజలు చేస్తూ ప్రజా సేవ నుండి పరమాత్ముడి సేవ చేస్తు ప్రజా ప్రతినిధి గా, రాజకీయ నాయకుడిగా ఎన్నో పదవులు అనుభవించి ఎంతో మందికి సేవలందించారు ఆయన. సిపిఐ ప్రజా ఉద్యమ నాయకుడు మహమ్మద్ రజబ్ ఆలీ స్ఫూర్తి తో విప్లవ భావాలు కలిగిన వ్యక్తి శ్రీనివాసరావు. రాజకీయలపై మక్కువతో పోరాటాల స్ఫూర్తితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తనకంటూ ఓ స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు ఆయన. కొత్తగూడెం సొసైటీ చైర్మన్ గా, జిల్లా బ్యాంకు డైరెక్టర్ గా పనిచేసి ఎంతో మంది రైతులకు రుణాలు ఇవ్వటం జరిగింది. కొద్దికాలం టిడిపిలో పనిచేసి మారిన రాజకీయ పరిస్థితి వల్ల రాజకీయాలకు దూరం గా వుంటున్నారు ఆయన. నిత్యం శ్రీ రాముడి సేవ చేస్తు తన భక్తి ప్రవర్తులను చాటుతూనే ఆలయలా నిర్మాణలు, పండుగలు వంటి వాటిలో కూడా తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుతున్నారు. నూతనంగా నిర్మించుకున్న శ్రీ రామమందిరం నిర్మాణం కు రూ 5లక్షల. అలాగే 30 వేల ను ముత్యాలమ్మ, బొడ్రాయి, పోతురాజు విగ్రహాలు ఇవ్వడమే కాకుండా ఒక లక్ష రూ-1,లక్ష శ్రీ రామ మందిరం, ముత్యాలమ్మ, బొడ్రాయిల ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవంకు ఇచ్చారు. అంతే కాకుండా 2023 ఫిబ్రవరి 14,15,16 తేది లలో ప్రతిష్ఠ జరుపుకొని దిగ్విజయం గా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ రెండు సంవత్సరాల కాలం లో ఉదయం సాయంత్రం రెండు పూటలా భక్తి శ్రద్ద లతో పూజలు చేస్తూ దేవుడు కి భక్తులు కి మధ్య వారధి గా తన సేవలు అందిస్తున్నారు. అంతే కాకుండా తనకి వచ్చే రూ 2000లు పెన్షన్ ను దుపా దీప నైవేద్యం కొరకు ఖర్చు చేస్తూ సంవత్రం కాలం లో వచ్చే అన్ని పండుగ లను ప్రత్యేక పూజ కార్యక్రమలు చేస్తూ పరమాత్ముడి సేవలో గడుపుతున్నారు.

## ముగిసిన పదవ తరగతి పరీక్షలు

### 3,4వ తేదీల్లో ఒకేషనల్, అరబిక్, సంస్కృత

### జిల్లా వ్యాప్తంగా 99 శాతం హాజరు

### పరీక్షల నిర్వహణలో జిల్లా అధికారుల కృషి




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. శుక్రవారం మార్చ్ 21 వ తేది పరీక్షలు ప్రారంభంమై బుధవారం ఏప్రిల్ 02 వ తేది ముగిసాయి. కొన్ని జిల్లాలో 3వ తేది ఒకేషనల్, 4వ తేది ఓఎస్-ఎస్సి మెయిన్ లాంగ్వేజ్ (అరబిక్,సంస్కృతం) నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం తెలంగాణ వ్యాప్తంగా 11,547 పాఠశాలల నుండి మొత్తం 5,09,403 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు నమోదు చేసుకున్నారు, ఇందులో 2,58,895 మంది బాలురు 2,50,508 మంది బాలికలు ఉన్నారు.రాష్ట్ర మొత్తం పరీక్ష విధులు నిర్వహించడానికి 2,650 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 2,650 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్ష కి సంబందించిన ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కార్యాలయంలో, అన్ని జిల్లా విద్యా కార్యాలయాలతో పాటు, 24 గంటలూ పనిచేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 73 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 12,282 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షల నిర్వహణకు 73 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఏడుగురు రూట్ అధికారులు. 73 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 26 మంది సెంటర్ కస్టోడియన్లు, 73 మంది సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగాయి, జిల్లావ్యాప్తంగా 12,269 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారయ్యారు, 99% హాజరు నమోదు అయింది. ఫస్ట్ లాంగ్వేజ్ (కాంపోజిట్ కోర్సు) పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:50 వరకు జరుగాయి. సైన్స్ పరీక్ష రెండు భాగాలుగా విభజించబడింది, పార్ట్ %×% (ఫిజికల్ సైన్స్) ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు జరుగింది, పార్ట్ %××% (బయోలాజికల్ సైన్స్) మరుసటి రోజున నిర్వహించబడింది. పరీక్ష సమయం లో ప్రశ్నపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిళ్లను పోస్టాఫీసులకు చేరవేసేందుకు పోలీసు బందోబస్తు, పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో చేసి, మాల్ ప్రాక్టీస్ ను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేసే విధంగా తగిన చర్యలు తీసుకున్నరు. విద్యార్థులందరూ పరీక్షా కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్ సర్వీస్ లు నడిపేలా ఆర్టీసీ అధికారులు ప్రణాళిక ఏర్పాటు చేసి విద్యార్థులను సకాలంలో గమ్యాస్థానికి చేర్చడంలో వారి వంతు విధులు నిర్వహించడం చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి పకడ్బందీగా జిల్లా అధికారులు సమిష్టి కృషి చేయడం జరిగింది.

## సింగరేణి ప్యానల్ న్యాయవాదిగా సీనియర్ న్యాయవాది జీవీకే మనోహర్

### సింగరేణి సి.ఎం.డిని కలిసి అభినందనలు తెలిపిన మనోహర్



**కొత్తగూడెం సింగరేణి సూర్య(మేజర్ న్యూస్)-** ప్రభుత్వ రంగ సంస్థలను సింగరేణి కంపెనీ యాజమాన్యం ఇటీవల కంపెనీ న్యాయవాదులను నియమించింది. ఈ క్రమంలో సీనియర్ న్యాయవాది జీవీకే మనోహర్ కంపెనీ సిఎండి ఎన్ బలరాముడు కలిసి అభినందనలు తెలిపారు. కాగా గత మూడు నెలల క్రితం వరకు ప్యానల్ న్యాయవాదిగా ఉన్న వట్టి కొండ సురేష్ బాబు మరణం అనంతరం ఆ పోస్ట్ ఖాళీగా ఉంది. ఈ సందర్భంగా సీఎం డి ఎన్ బలరాం మాట్లాడుతూ సింగరేణి సంస్థ న్యాయపరంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

# చిరుధాన్యాలు.. పోషకాల గనులు




రొంపేడు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి కవిత

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** చిరుధాన్యాలు పోషకాల గనులని, మన నిత్యజీవితంలో ఆహారంగా తీసుకోవడం వలన మధుమేహనాన్ని నియంత్రించడం, అధిక ఫైబర్ ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపరచడం గుండె సంబంధిత వ్యాధులను తగ్గించడమే కాక రక్తపోటు నియంత్రణ లోను అధిక పరిణామములు క్యాల్షియం ఉండటం వలన ఎముకల బలాన్ని పెంచడంలోనూ తోర్పడతాయని రొంపేడు ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ కవిత పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి ఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల మిల్లెట్ మ్యాజిక్ ప్రదర్శనలో ఆమె మాట్లాడారు. చిరుధాన్యాలు "పోషకాల గనులు" అని వీటిని మన నిత్యజీవితంలో ఆహారంగా తీసుకోవడం వలన మధుమేహాన్నినియంత్రించడం,అధిక ఫైబరమిల్లెట్స్ ను ఆహారంలో చేర్చుకోవడం హార్మోన్ల సమతుల్యతను సాధించవచ్చునని, నేటి బాలికలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య పీసీఓడీ ని, ఇంకా బి-విటమిన్ కొరతను అధిగమించగలమని, చర్మం ఆరోగ్యంగా ఉంచుతాయి కనుక వార్ధక్యం దరిచేరదని ఉద్ఘాటించారు. అన్ని రకాల చిరుధాన్యాలను పరిశీలించి, వంటలను రుచి చూసి విద్యార్థుల పాకప్రావీణ్యాన్ని మెచ్చుకున్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య నేటి ఆధునిక ఫాస్ట్ ఫుడ్ కాలంలో తమ విద్యార్థులు ఎంతో విజ్ఞతతో చిరుధాన్యాలపై అవగాహన పెంచేవిధంగా ఇటువంటి మిల్లెట్ వంటలను వండి అందరికీ రుచి చూపించడం మిక్కిలి అభినందనీయం అన్నారు. వారినీ విధంగా ప్రోత్సహించిన వృక్షశాస్త్ర విభాగాన్ని, ప్రదర్శనను ఆరంభించిన డాక్టర్ కవితను ప్రశంసించారు. ప్రదర్శన ఆద్యంతం కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది చిరుధాన్యాలతో వండిన అన్నం, ఇడ్లీ, అట్టు, రొట్టె, బూరెలు, చక్రాలు, రకరకాల మిల్లెట్ జావలు మరియు పాయసాన్ని ఉత్సాహంగా రుచి చూస్తూ వండిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ పర్యవేక్షకురాలు పి కృష్ణవేణి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ ఎం వెంకటేశ్వర్ రావు, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ జి శేఖర్, టి రాజు, బి సరిత, బి సురేందర్ ,ఎస్ ఈశ్వర్, డాక్టర్ ఎంరాజు,డి వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్, టి యువకుమార్ పి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# సత్వర ఉపాధికి పాలిటెక్నిక్ డిప్లొమాలో చేరండి

### సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి శ్రీనివాస్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** పదో తరగతి పూర్తి చేసిన తర్వాత ఇంజనీరింగ్ రంగంలో ప్రస్థానం ప్రారంభించాలనుకునే విద్యార్థులకు పాలిటెక్నిక్ డిప్లొమా ఉత్తమ ఎంపిక అని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ జి శ్రీనివాస్ పేర్కొన్నారు.అయితే ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా, ఈసెట్ ద్వారా నేరుగా బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో చేరాలంటే పాలిసెట్ (పాలిటెక్నిక్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)ద్వారా ప్రవేశం పొందవచ్చునని,2025 టిఎస్ పాలీసెట్ నోటిఫికేషన్ విడుదలఇటీవలే తెలంగాణ ప్రభుత్వం 2025 సంవత్సరానికి సంబంధించి టిఎస్ పాలిసెట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఈ సందర్భంలో పాలిసెట్ పరీక్ష విధానం, కోర్సులు, ఉపాధి అవకాశాలకోసం పదో తరగతి ఉత్తీర్ణత కావాలని, అంతేకాకుండా 2025లో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.పాలిసెట్ పరీక్ష ఆఫ్లైన్ మోడ్లో నిర్వహించబడుతుందని,పరీక్ష వ్యవధి 2 గంటలు 30 నిముషాలని,మొత్తం మార్కులు 150 ఇందులోమ్యాథమెటిక్స్ 60 ప్రశ్నలు, (50 మార్కులు)ఫిజిక్స్ 30 ప్రశ్నలు (30 మార్కులు)కెమిస్ట్రీ 30 ప్రశ్నలు (30 మార్కులు), బయాలజీ 30 ప్రశ్నలు (30 మార్కులు), అదేవిధంగాడిప్లొమా కోర్సులు - విభాగాలు పాలిటెక్నిక్స్లో వివిధ విభాగాల్లో టెక్నికల్, నాన్-టెక్నికల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందులోసివిల్, ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్,క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా3డీ యానిమేషన్, గ్రాఫిక్స్కెమికల్ ఇంజనీరింగ్టెక్స్టైల్ ఇంజనీరింగ్బయోమెడికల్ ఇంజనీరింగ్, మైనింగ్ ఇంజనీరింగ్,ప్రింటింగ్ టెక్నాలజీ,అపెరల్ డిజైన్, ఫ్యాషన్ టెక్నాలజీ లు ఉంటాయని తెలిపారు.డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు పరిశ్రమల్లో సూపర్వైజర్గా చేరొచ్చునని,. నెలకు రూ. 30,000 వరకు వేతనం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

# ఆర్యభట్ట ఉపగ్రహ ప్రయోగ స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం

### సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 19న సింగరేణి విద్యాసంస్థల్లో ఆర్యభట్ట ఉపగ్రహ ప్రయోగ స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని సంస్థ ఎడ్యుకేషనల్ జి శ్రీనివాసరావు తెలిపారు.ఇస్రో 19 ఏప్రిల్ 1975న ఆస్ట్రాఖాన్ ఒబ్లాస్ట్ యొక్క ఫెడరల్ అడ్మినిస్ట్రేటివ్ టెరిటరీలో భాగమైన కస్పుటిన్ యార్లోని సోవియట్ యూనియన్ (ఇప్పుడు రష్యా) రాకెట్ లాంచ్ కాంప్లెక్స్ నుండి కాస్మోస్-3ఎం లాంచ్ వెహికల్ని ఉపయోగించి ఆర్యభట్టను ప్రయోగించిందని తెలిపారు. స్నేహపూర్వక దేశాల కోసం అంతరిక్షంలోకి ప్రవేశించే ఇంటర్కోస్మోస్ ప్రోగ్రామ్లో భాగంగా సోవియట్ యూనియన్ మొదటి ఉపగ్రహం ఆర్యభట్టను ప్రయోగించిందని తెలిపారు. స్పేస్క్రాఫ్ట్ మెయిన్ఫ్రేమ్ మార్చి 1981 వరకు చురుకుగా ఉందని, కక్ష్య క్షయం కారణంగా 10 ఫిబ్రవరి 1992న ఉపగ్రహం భూమి యొక్క వాతావరణంలోకి ప్రవేశించిందని,భారతదేశం, సోవియట్ యూనియన్ మధ్య ఒప్పందం కుదిరిన తర్వాత భారత ఉపగ్రహాన్ని ప్రయోగించాలని సోవియట్ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. యు ఎస్ ఎస్ ఆర్ వివిధ భారతీయ ఉపగ్రహాలను ప్రయోగించడానికి బదులుగా నౌకలను ట్రాక్ చేయడానికి, నౌకలను ప్రయోగించడానికి భారతీయ నౌకాశ్రయాలను ఉపయోగించుకోవడానికి అనుమతించిందని, భారతదేశపు మొట్టమొదటి ఉపగ్రహం ఆర్యభట్టకు ప్రాచీన గణిత శాస్త్రజ్ఞుడు- ఖగోళ శాస్త్రజ్ఞుడు ఆర్యభట్ట పేరు పెట్టారని పేర్కొన్నారు.ఈ చారిత్రాత్మక సందర్భంగా, సింగరేణి పాఠశాలలు, కళాశాలల్లో అంతరిక్ష శాస్త్రంపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు 'భారత అంతరిక్ష శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో 50 ఏళ్ల ప్రయాణం' అనే అంశంపై వ్యాసరచన క్విజ్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు.

# 9మంది సిపిఎం నాయకులపై కేసు నమోదు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండల ప్రధాన కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రభుత్వ అనుమతులు లేకుండా నిరసన చేపట్టి రహదారి పై ధర్నా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన తొమ్మిది మంది సిపిఎం మండల నాయకులపై కేసు నమోదు చేసినట్లు జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి పేర్కొన్నారు. బుధవారం ఉదయం ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా నిరసన చేపట్టి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, రోడ్డుపై బైటయించి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ..రహదారి వెంట ప్రయాణికులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ తో పాటు మరో ఎనిమిది మందిపై కేసు నమోదు చెయ్యడం జరిగిందని ఎస్సై రవి వెల్లడించారు.

# చీఫ్ మెడికల్ ఆఫీసర్గా భాద్యతలు చేపట్టిన డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్



**కొత్తగూడెం సింగరేణి సూర్య( మేజర్ న్యూస్) -** ఆర్జి-1 ఏరియా హాస్పిటల్ లో ఏసిఎంఓ గా పనిచేస్తూ ఇటీవల సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా నియామకమైన డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ బుధవారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ లో సిఎంఓ ఛాంబర్లో చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా ఏసిఎంఓ ఎం.ఉష, డివై.సిఎంఓ జి.సునీల, డాక్టర్లు, సిఎంఓఏఐ ప్రతినిధులు, అధికారులు, మెయిన్ హాస్పిటల్ సిబ్బంది, యూనియన్ నాయకులు డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్తగూడెం ఏరియా జీఎంని సన్మానించిన సీఎంఓఏఐ కొత్తగూడెం ఏరియా కమిటీ



**కొత్తగూడెం సింగరేణి సూర్య( మేజర్ న్యూస్)-** ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు గాను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ లో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలేం రాజు ని కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహారావు, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉద్యోగస్తులు అధికారులు, యూనియన్ ప్రతినిధులు ఎవరికి వారు వారి వారి కేటాయించిన పనులలో రక్షణతో నిర్వర్తించి ఏరియాను నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోగలిగామన్నారు.ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరాలలో నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో పూర్తి చేయాలని సంస్థ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించి కృషిచేయాలని, సింగరేణి సంస్థను కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు, అధికారులకు,యూనియన్ ప్రతినిధులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా సీఎంఓఎఐ వైస్ ప్రెసిడెంట్ రమేష్, అజ్మీర శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు,కొత్తగూడెం ఏరియా సీఎంఓఎఐ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల్లో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### ఎమ్మెల్యే కు వినతిపత్రం అందించిన జర్నలిస్ట్ సంఘం

### సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** జూలూరుపాడు మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (జెయుడబ్ల్యుజే) ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సమయంలో మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు వురిమెళ్ల పూర్ణచంద్రరావు,ఉపాధ్యక్షులు మోదుగు ప్రభాకర్ ఎమ్మెల్యే తో మాట్లాడారు.మండల వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు (ఇంటి స్థలాలు ఉన్న జర్నలిస్టులకు) రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు మొదటి అవకాశం కల్పించాలని కోరారు.తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జర్నలిస్టులతో మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రభుత్వ పథకాల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయించేందుకు స్థలాన్ని ఎంపిక చేయాలని తహశీల్దార్ స్వాతిబిందు కు సుచించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు వురిమెళ్ల పూర్ణచంద్రరావు,ఉపాధ్యక్షుడు మోదుగు ప్రభాకర్, సహాయ కార్యదర్శి షేక్ సిద్ధిఖ్, మోదుగు ఆదాం, సంగం నాగరాజు పాల్గొన్నారు.